మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించండి. షేర్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 87 | కర్నూలు | శుక్రవారం 08-05-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

ప్రజా సమస్యలకు వందశాతం పరిష్కారం

సమిష్టి పితో..ప్రజలకు జవాబుదారీతనం
పెట్టుబడుల కోసం 28 ఉత్తమ విధానాలు
సింగపూర్ పాలనా విధానంపై అధ్యయనం
మోడల్‌గా ఓ జిల్లాలో అమలు చేసి చూద్దాం
కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు దిశానిర్దేశం

అమరావతి,మే 7(శ్రీచక్ర) : ప్రజా సమస్యలను వంద శాతం పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వ సేవలపై ప్రజలు సంతృప్తి చెందాలన్నారు. సచివాలయంలో ఏడో విడత కలెక్టర్ల సదస్సులో అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అందరం సమష్టిగా పని చేయాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని చెప్పారు. సరిగా పరిపాలించకపోతే ప్రజలు ఆమోదించే అవకాశం లేదని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఇదే విషయం స్పష్టమైందన్నారు. 'ప్రజా సంతృప్తే నాకు కొలమానం. ప్రస్తుతం రూ.9.74 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయి. గత ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను దారి మళ్లించింది. దీంతో కేంద్రం నిధులు ఇవ్వడం ఆపేసింది. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఆగిపోయింది. అభివృద్ధి లేకుంటే సంపద లేదు.. సంపద లేకుంటే సంక్షేమం లేదు. రాయల్ ఎన్‌ఫీల్డ్ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురాగలిగాం. పెట్టుబడుల కోసం 28 ఉత్తమ విధానాలు తీసుకొచ్చాం. గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్ పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా మారింది. దేశంలో ఉన్న అతిపెద్ద కంపెనీలన్నీ ఏపీలో ఏర్పాటు కాబోతున్నాయి. వారానికో కంపెనీ తీసుకొస్తున్నాం. రోజుకో శంకుస్థాపన చేస్తున్నాం. ప్రజల కోసం పనిచేసే వ్యక్తులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని చంద్రబాబు అన్నారు.మంత్రుల సింగపూర్ పర్యటనపై జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన

ప్రజెంటేషన్ తదితర అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. నేర్చుకోవటం అనేది నిరంతర పక్రియ అని తెలిపారు. అత్యుత్తమ విధానాలు ఎక్కడున్నా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. సింగపూర్‌లో అనుసరిస్తున్న పాలనా విధానాలు అక్కడి ప్రజల విశ్వాసాన్ని దక్కించు కున్నాయని చెప్పారు. సింగపూర్‌లోని అత్యుత్తమ విధానాలను తీసుకుని ఓ జిల్లాను మోడల్‌గా అభివృద్ధి చేద్దామని అన్నారు. సింగపూర్ విధానాల అమలుకు 90 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసి పర్యవేక్షణ చేయాలని సూచించారు. 'నేను కాదు మనం అనే విధానంలో ముందుకు వెళ్తాం.. ఈ విధానం నేటి నుంచి నాతో మొదలవుతుంది' అని సీఎం పేర్కొన్నారు. బెంచ్ మార్క్ సెట్ చేసేలా ఏపీ అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో రోజుకో ఎంఓయూ.. వారానికో శంకుస్థాపన జరుగుతోందన్నారు. వేగంగా పనిచేయాలని.. అంతే వేగంగా అభివృద్ధి చూపించాలని సూచించారువరిమితం కాకూడదన్నారు. ముఖ్యమో... పబ్లిక్ డెలివరీ అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. వినూత్నంగా ఆలోచిస్తే నిధుల కొరతను అధిగమించ వచ్చన్నారు. జిల్లా కలెక్టర్ల మధ్య అభివృద్ధిలో పోటీ ఉండాలని తెలిపారు. కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేశానని...

ఇప్పుడు ఆ సంస్థను ఏపీకి తెచ్చామని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

ఏపీకి ఎవరు వస్తున్నారో తెలుసా..?

లోకేశ్ ఆసక్తికర పోస్ట్

అమరావతి,మే7 (శ్రీచక్ర) సోషల్ మీడియా ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ ఓ ఆసక్తికర వీడియోను పోస్ట్ చేశారు. 'ఏపీకి ఎవరు వస్తున్నారో తెలుసా..?' అంటూ ఓ వీడియోను పోస్ట్ చేశారు. వీడియోను పోస్ట్ చేసిన లోకేశ్.. అందులో నీట్‌గా టక్ వేసుకుని, ట్రెండీ కళ్లజోడు పెట్టుకుని.. న్యూ లుక్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్(బు÷-లలెట్) డ్రైవ్ చేసుకుంటూ వెళ్తున్నట్లు కనిపించారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. మంత్రి లోకేశ్ లుక్‌ను పరిశీలించిన నెటిజన్లు ఏపీకి ఎవరు వస్తున్నారో కనిపెట్టేశారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌కు రాబోతున్నట్లు అంచనా వేశారు. బుధవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో భారీగా పెట్టుబడులకు ఆమోదముద్ర వేసింది. అందులో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కూడా ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ఈ క్రమంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏపీకి రాబోతోందంటూ ఇన్‌డైరెక్ట్‌గా ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ నెటిజన్లను ఆకట్టుకుంటోంది.

సంపద సృష్టితోనే అభివృద్ధి సాధ్యం

అభివృద్ధి లేకుంటే సంక్షేమం లేదు
రిఫార్మ్, ఇన్నోవేషన్, డెలివరీ చాలా ముఖ్యం
వారసత్వంగా రూ.9,74,000 కోట్లు అప్పు
రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నాం
కలెక్టర్ల సమిష్టి కృషితోనే సమస్యలకు పరిష్కారం
కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు

అమరావతి,మే7(శ్రీచక్ర) భివృద్ధి లేకుంటే సంపద లేదని.. సంపద లేకుంటే సంక్షేమం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మనం అందించే సేవలపై ప్రజలు సంతృప్తి చెందాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ గురువారం సచివాలయంలో జరుగుతోంది. ఈ సమావేశంలో వలు కీలక అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. అధికారులు సమష్టిగా పనిచేసి.. ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ప్రజాసమస్యలను వందశాతం పరిష్కరించాలని మార్గనిర్దేశర చేశారు. వారసత్వంగా రూ.9,74,000 కోట్లు అప్పుగా వచ్చాయని సీఎం చంద్రబాబు తెలిపారు. జగన్ హయాంలో కేంద్రప్రభుత్వం నుంచి రావాల్సిన స్కీముల నుంచి రూ. 10వేల కోట్లు డైవర్ట్ చేశారని ధ్వజమెత్తారు. దీంతో వారు డబ్బులు ఇవ్వలేదని చెప్పారు. రూ.1,30000 వేల కోట్లు అప్పులు చెల్లించకుండా ఉంచేశారని మండిపడ్డారు. ఏపీని పునఃనిర్మిస్తామని తాను, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చామని ప్రస్తావించారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. రిఫార్మ్, ఇన్నోవేషన్, డెలివరీ అనేది చాలా ముఖ్యమని చెప్పుకొచ్చారు. అందరి సహకారంతో రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు వచ్చిందని.. ఇది సమష్టి విజయమని ఉద్ఘాటించారు. ఈ అవార్డు తనకు బాధ్యతతో కూడినది అని.. నిజానికి ఇలాంటి అవార్డులు పాజిటివ్ మూడ్ క్రియేట్ చేస్తాయని వ్యాఖ్యానించారు. మీ అందరి సహకారంతోనే తనకు ఈ అవార్డు వచ్చిందని అన్నారు. రెండేళ్ల క్రితం రాష్ట్రం గురించి ఏం మాట్లాడారని? ఇప్పుడు ఏం మాట్లాడుకుంటున్నారనే దానికి ఈ అవార్డు ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. మంత్రులు, సీఎస్ మొదలుకుని... గ్రామస్థాయి అధికారి వరకు వనిచేయడం వల్లే ఈ అవార్డు దక్కిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ పెట్టుబడులను ఏపీకి తీసుకురాగలిగామని సీఎం చంద్రబాబు తెలిపారు. పెట్టుబడుల కోసం 28 ఉత్తమ విధానాలు తీసుకువచ్చామని చెప్పుకొచ్చారు. గ్రీన్‌ఎనర్జీ, డేటా సెంటర్ పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ ఉందని వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు రూ.23లక్షల కోట్ల ఎంవోయూలు పూర్తి చేశామని తెలిపారు. ఇప్పటికే జరిగిన ఎంవోయూల ద్వారా 24లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని వివరించారు. దేశంలోని అతిపెద్ద కంపెనీలన్నీ ఏపీలో ఏర్పాటు కాబోతున్నాయని వెల్లడించారు. వారానికో కంపెనీ తీసుకొస్తున్నామని.. రోజుకో శంకుస్థాపన చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌కు రెండు జిల్లాల నుంచి కొత్తగా కలెక్టర్‌లు వచ్చారని తెలిపారు. ఎన్నికల్లో ప్రజల మ్యాండేట్ నిన్న కూడా చూశామని... సరిగా పనిచేయకపోతే ప్రజలు ఆదరించరని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనారోగ్యం కారణంగా ఈ సమావేశానికి రాలేకపోయారని... తాము ఇద్దరం కలిసి ఇచ్చిన హామీలు నేరవేర్చాల్సి ఉంటుందని

చెప్పారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లు ఏపీలో ఏమాత్రం అభివృద్ధి లేకపోయినా ఇప్పుడు చాలా వరకూ ట్రాక్‌లో పెట్టగలిగామని అన్నారు. ఆర్థిక అసమానతలు పరిష్కరించి జీవన ప్రమాణాలు పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల కలయికే కూటమి ప్రభుత్వమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు. గతంలో డెలివరీ లీకేజిలు ఎక్కువగా ఉండేవని... ఇప్పుడు డీబీటీ ద్వారా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి నిధులు వెళ్తున్నాయని వివరించారు. జగన్ హయాంలో ఏపీలో రోడ్లు రోడ్ల అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు. వివిధ పాలసీలతో పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రజల సంతృప్తి స్థాయిని కొలమానంగా పెట్టుకుని పాలన అందిస్తున్నామని తెలిపారు. ఒకప్పుడు కలెక్టర్ రిపోర్టు పంపేవారని.. అయితే వారు ఇప్పుడు పంపక్కరలేదని... తామే పంపిస్తామని అన్నారు.

ఒకే ప్లాట్ ఫాంపైకిరెవెన్యూ, రిజిస్ట్రేషన్ సర్వీసులు

వేగంగా డిజిటలైజేషన్ పక్రియ పూర్తి
సిటిజెన్ ఫ్రెండ్లీగా రిజిస్ట్రేషన్ శాఖ
కలెక్టర్ల సదస్సులో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి,మే7(శ్రీచక్ర) : రిజిస్ట్రేషన్ శాఖను సిటిజెన్ ఫ్రెండ్లీగా తయారు చేస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ సర్వీసులు ఒకటే ప్లాట్ ఫాంపైకి తీసుకురావాలని నిర్ణయించామన్నారు. డిజిటలైజేషన్ పక్రియను వేగంగా చేపడుతున్నామని చెప్పారు.బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సాధించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి అభినందనలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరుగుతున్న 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మంత్రి ప్రసంగిస్తూ.. రాష్ట్రాన్ని గత పాలకులు విధ్వంసం చేసినా.. పునర్నిర్మించుకుంటున్నామని తెలిపారు. భూ సంబంధిత అంశాల్లో సంస్కరణలు తీసుకువచ్చామని.. అడంగళ్లు, పాస్ పుస్తకాలు వేగంగా అందిస్తున్నామని చెప్పారు. 1.37 లక్షల ఎకరాలు 22ఏ నుంచి తొలగించామని మంత్రి వివరించారు. రీసర్వే పక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి భూ వివాదాల్లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేస్తామని వెల్లడించారు. రాష్ట్రం నుంచి సింగపూర్ దేశానికి అధ్యయనం కోసం వెళ్లామని.. పాలనావరమైన అంశాలను చాలా నేర్చుకున్నామని అన్నారు. సింగపూర్ దేశంలో ప్రెసిషన్, ఇంటిగ్రేషన్, సైన్స్‌ను పాలనలో ఇంటిగ్రేట్ చేశారన్నారు. గవర్నెన్సు అంటే టీమ్ వర్క్‌గా పని చేస్తున్న విధానం సింగపూర్‌లో ఉందని... ఏపీలోనూ ఇదే అంశాన్ని సీఎం పదేపదే చెబుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సుపరిపాలనతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నది ప్రభుత్వ విధానమని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు- సర్వీస్ డెలివరీ అనేది అత్యంత కీలకమైన అంశమని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి నిర్దేశిరచిన 10 సూత్రాల ఆధారంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారమవుతుందన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయగలమని తెలిపారు. స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తేనే అభివృద్ధి, స్వయం సమృద్ధి సాధించగలమన్నారు. విద్య, వైద్యం లాంటి సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా ప్రజలకు అందించాలన్నారు. సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్తూ నిర్ణయాలు తీసుకోవటంలో ఎలాంటి సంకోచం ఉండకూడదని సీఎస్ సాయి ప్రసాద్ పేర్కొన్నారు.

త్వరలో స్థానిక ఎన్నికల నిర్వహణ

ఎల్‌నినోతో వర్షాభావ పరిస్థితులు
అందుకు తగ్గట్లుగా వ్యవసాయ ప్లాన్ ఉండాలి
స్వర్ణాంధ్ర విజన్ 10 సూత్రాలపై కలెక్టర్ల కు బాబు సూచన

అమరావతి,మే7(శ్రీచక్ర) : త్వరలో స్థానిక ఎన్నికలు నిర్వహిద్దామని ముఖ్య మంత్రి చంద్రబాబు కలెక్టర్లతో అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 10 సూత్రాలపై కలెక్టర్ల సదస్సులో సీఎం సమీక్ష నిర్వహించారు. వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువ పడే అవకాశం ఉందని, దీనికి తగ్గట్టు కలెక్టర్లు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాధార పంటలు, మెట్ట పంటలు, ఉద్యాన పంటలకు అనుగుణంగా నీటి ప్రణాళికలు చేసుకోవాలన్నారు. స్వచ్ఛ రథాల ద్వారా వ్యర్థాల సేకరణ, స్వచ్ఛ రహదారుల శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించగలిగితే మరింత అభివృద్ధి సాధించగలమని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. రైలు మార్గం ద్వారా ప్రతి కిలోమీటరుకు రూ. 1.83 వ్యయం అవుతుంటే రహదారి మార్గంలో జరిగే రవాణాపై రూ. 3.40 ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. రవాణా వ్యయం గణనీయంగా తగ్గితేనే ఏపీకి గరిష్టంగా ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు. పారిశ్రామిక పార్కులకు రోడ్, రైల్ కనెక్టివిటీ పెరగాలని తెలిపారు. విలువైన 64 జాతీయ రహదారి ప్రాజెక్టులు వస్తున్నాయని తెలిపారు. రూ.64 వేల కోట్ల విలువైన 624 రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. డీపీఆర్ దశలో ఉన్నాయన్నారు. ఎక్స్‌ప్రెస్, లోకల్ ట్రైన్స్ లాంటి ప్రాజెక్టులు వస్తాయని, నాలుగు లేన్లతో రైల్వే మార్గాల విస్తరణ జరగబోతోందని వెల్లడించారు. ఆర్వోబీలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి కావాలని స్పష్టం చేశారు. లాజిస్టిక్స్ పార్కులు వస్తే పెద్ద ఎత్తున ఎకనామిక్ వస్తుందన్నారు.

సంపాదకీయం

కాంగ్రెస్ పునరాగమనం...

దక్షిణాదిలో కాంగ్రెస్ హవా కొనసాగుతున్నది. ఇప్పటికే కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అధికారాన్ని దక్కించుకున్న హస్తం పార్టీ, ఇప్పుడు కేరళలోనూ జైత్రయాత్రను కొనసాగించింది. రెండేండ్లుగా దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని నిరూపించుకుంటూ వస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కర్నాటకలో మొత్తం 224 స్థానాలకుగాను కాంగ్రెస్ ఏకంగా 135 స్థానాలను గెలుచుకుని భారీ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇక్కడ బీజేపీని కేవలం 66 స్థానాలకే పరిమితం చేసి తన సత్తా చాటింది. తెలంగాణలోనూ పదేండ్ల బీఆర్ఎస్ పాలనకు బ్రేక్ వేస్తూ కాంగ్రెస్ సంచలన విజయం సాధించింది. మొత్తం 119 స్థానాల్లో కాం గ్రెస్ 65 స్థానాలను గెలుచుకొని రేవంత్ రెడ్డి నేతృత్వంలో అధికారాన్ని చేజిక్కించుకుంది. కర్నాటక, తెలంగాణ తర్వాత ఇప్పుడు కేరళలోనూ విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలే స్తున్నది. ఈ విజయంతో దక్షిణాదిలో ప్రధాన రాష్ట్రాలన్నీ ఇప్పుడు కాంగ్రెస్ ఖాతాలో చేరాయి. తాజాగా.. వెలువడిన కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) ప్రభంజనం సృష్టించింది. దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్) పాలనకు చరమగీతం పాడుతూ, కేరళ ఓటర్లు యూడీఎఫ్ వైపు మొగ్గు చూపారు. మొత్తం 140 స్థానాలు ఉన్న కేరళ అసెంబ్లీలో, యూడీఎఫ్ 102 స్థానాల్లో విజయం సాధించి స్పష్టమైన మెజారిటీని దక్కించుకుంది. ఇందులో ఒక్క కాంగ్రెస్ పార్టీయే 63 స్థానాలను గెలుచుకోవడం విశేషం. పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ కేవలం 35 స్థానాలకే పరిమితమైంది. 2026 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు పశ్చిమ బెంగాల్, అస్సాంలలో బీజేపీకి అధికారాన్ని కట్టబెట్టి ఉండవచ్చు. కానీ ఈ గణాంకాల వెనుక భారత రాజకీయ గమనాన్ని మార్చగల ఒక లోతైన కథ దాగి ఉంది. అది 'కాంగ్రెస్ పార్టీ పునరాగమనం'. పైకి ఓటమిలా కనిపిస్తున్నా, వ్యూహాత్మకంగా చూస్తే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీయే అతిపెద్ద రాజకీయ లబ్ధిదారుగా అవతరించిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా మలబార్ రీజియన్‌లో ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) తో కలిసి కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది. క్షిణ భారతదేశం కాంగ్రెస్ ఒక అభేద్యమైన కంచుకోట అని, ఇక్కడ బీజేపీ గడ్డు రాజకీయ పరిస్థితులను ఎదుర్కొంటోందని కేరళ ఫలితాలు మరోసారి నిరూపిస్తున్నాయి. ఈ విధంగా దక్షిణాన కర్ణాటక, తెలంగాణల తర్వాత కేరళలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడనుంది. నిజానికి కేరళలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల చరిష్మా, క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టత రాష్రాన్ని కాంగ్రెస్‌కు సురక్షిత ప్రాంతంగా మార్చాయి. కర్ణాటక, తెలంగాణ తర్వాత కేరళలోనూ గెలవడంతో దక్షిణ భారతదేశంలో కాంగ్రెస్ ఒక తిరుగులేని శక్తిగా ఎదిగింది. ఇక్కడ బీజేపీ ఎంత ప్రయత్నించినప్పటికీ, తన స్థానాలను పెంచుకోలేకపోయింది. 2021లో బెంగాల్‌లో కాంగ్రెస్ రాష్ట్రంలో పూర్తిగా కనుమరుగు అయ్యింది. కానీ ఈ దఫా జరిగిన ఎన్నికల్లో బెంగాల్‌లో కాంగ్రెస్ 3% ఓట్ల వాటాను సంపాదించి, రెండు సీట్లను కూడా గెలుచుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ బలహీనపడటం కాంగ్రెస్‌కు వరంగా మారింది. టీఎంసీ పతనం తర్వాత ఏర్పడిన ప్రతిపక్ష శూన్యతను పూరించడానికి లౌకికవాద ఓటర్లు మళ్లీ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో ఇక్కడ పోరు బీజేపీ వర్సెస్ కాంగ్రెస్‌గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత 15 ఏళ్లుగా మమతా బెనర్జీతో సంబంధం ఉన్న ముస్లిం ప్రాబల్య ప్రాంతంలో తన రాజకీయ వట్టును బలపరుచుకునేందుకు కాంగ్రెస్‌కు ఇప్పుడు అవకాశం ఉంది. బెంగాల్‌లో అధికార మార్పిడి భవిష్యత్తులో బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటీకి దారితీయవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక తమిళనాడులో నిజానికి రాష్ట్రంలో కాంగ్రెస్ ద్రావిడ రాజకీయ పార్టీల కారణంగానే అధికారం కోల్పోయి, తిరిగి రాలేక కేవలం ఒక 'జూనియర్ భాగస్వామి'గా మిగిలిపోయింది. కానీ ఇప్పుడు విజయ్ పార్టీ గెలుపు, అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి టీవీకేకు కాంగ్రెస్ అవసరం ఏర్పడటం చూస్తుంటే.. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు మళ్లీ మంచి రోజులు రాబోతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. అస్సాంలో మైనారిటీ ఓటర్లు పూర్తిగా కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. బద్రుద్దీన్ అజ్మల్ ఓటమి అస్సాం భవిష్యత్ రాజకీయాలను ద్విముఖంగా మార్చేసింది. ఇప్పుడు బీజేపీకి ఓట్లను చీల్చే పార్టీలు ఏవీ మిగలకపోవడంతో, భవిష్యత్తులో కాంగ్రెస్‌కు అధికార పీఠం సులువుగా చేజిక్కించుకునే మార్గం కనిపిస్తోంది. ఐదు రాష్ట్రాల్లోని ఎన్నికల ఫలితాలు మమతా బెనర్జీ, స్టాలిన్, బద్రుద్దీన్ అజ్మల్ వంటి నాయకులను బలహీనపరిచి, ప్రతిపక్ష "ఇండియా" కూటమిలో కాంగ్రెస్‌ను అత్యంత శక్తివంతమైన పాత్రలో నిలబెట్టాయి. గత కొన్ని దశాబ్దాలుగా ప్రాంతీయ పార్టీలైన టీఎంసీ, డీఎంకే బలంగా ఉండటం కాంగ్రెస్‌కు అతిపెద్ద సమస్యగా ఉండేది. ఈ 2026 ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు దేశ వ్యాప్తంగా ఒక కొత్త "అవకాశాన్ని" కల్పించాయని విశ్లేషకులు చెబుతున్నారు. బీజేపీ 'సాంస్కృతిక జాతీయవాదం'కు వ్యతిరేకంగా 'రాజ్యాంగ జాతీయవాదం'ను నిలబెట్టి ఓట్లు గెలుచుకోగలమని నిరూపించుకోవడానికి కాంగ్రెస్‌కు ఒక అవకాశం లభించిందని అంటున్నారు. 2026 ఎన్నికల ఫలితాలు బీజేపీకి అధికారాన్ని ఇవ్వడంతో పాటు, కాంగ్రెస్‌కు ఒక ఆశాకిరణాన్ని కూడా అందించాయి. ఇకపై కాంగ్రెస్ కేవలం ఒక పార్టీ మాత్రమే కాదని, బీజేపీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉన్న ఏకైక శక్తి అని నిరూపించుకుంది.

ఎల్ఆర్ఎస్ మేళాకు విశేష స్పందన

దరఖాస్తుదారులకు వెంటనే ప్రొసీడింగ్స్ అందజేత

కర్నూలు, మే 07 (శ్రీచక్ర): ఏళ్ల తరబడి చట్టబద్ధత పొందని లేఅవుట్లకు విముక్తి కల్పించే లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) కు సంబంధించి ఇప్పటికే దరఖాస్తు చేసుకొని వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ఎల్ఆర్ఎస్ మేళాకు విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి ప్రక్రియ పూర్తి చేసి ప్రొసీడింగ్స్ అందజేసేందుకు నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం ప్రారంభించిన ఎల్ఆర్ఎస్ మేళాకు దరఖాస్తుదారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రక్రియ పూర్తి చేస్తున్న వారికి కమిషనర్ చల్లా ఓబులేసు ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేస్తున్నారు. ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు గడువు ముగిసిన నేపథ్యంలో, ప్రక్రియ పూర్తికి అవసరమైన షార్ట్ ఫాల్ పత్రాలు సమర్పించి, ఫీజులు చెల్లించిన వారికి ధృవీకరణ పత్రాలు, ప్రొసీడింగ్స్ అందజేస్తున్నారు. ఈ ప్రక్రియను నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్వయంగా పర్యవేక్షిస్తూ, అర్హులైన దరఖాస్తుదారులకు ప్రొసీడింగ్స్ అందజేస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసిన వారు అవసరమైన పత్రాలు, ఫీజులు త్వరితగతిన పూర్తి చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా దరఖాస్తుదారులు మిగిలి ఉంటే శుక్రవారం మేళాను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సిటీ ప్లానర్ వై. వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్‌టీపీలు తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయానికి ఆదర్శానికి నిదర్శనమే రామాయణం: శ్రీనివాస రామానుజ దాసు

కర్నూలు, మే 07 (శ్రీచక్ర): అభ్యుదయానికి ఆదర్శానికి నిదర్శనమే శ్రీమద్రామాయణమని, మానవీయ విలువలకు పట్టంకట్టిన శ్రీరాముడికంటే ఆదర్శమూర్తి ఈ భూమిపై మరొకరెవరూ కనిపించరని గుంటూరు జిల్లా, నంబూరు ఆశ్రమం పౌరాణికులు, మధుర వాచస్పతి శ్రీనివాస రామానుజదాసు అన్నారు. కర్నూలు నగరంలోని శ్రీ భరతమాత ఆలయంనందు ఏడురోజులుగా జరుగుతున్న సుందరకాండ ప్రవచన సప్తాహం అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిసింది. ×ప్రవచన సుధానిధి పురస్కారంతో ఘన సన్మానం ప్రవచనకర్త శ్రీనివాస రామానుజదాసుకు భరతమాత సేవాసమితితోపాటు వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధుల సమక్షంలో జ్ఞాపిక, దుశ్శాలువ, పూల మాలతోపాటు నగదు అందించి ఘనంగా సత్కరించారు. డాక్టర్ తొగట సురేశ్ బాబు రచించిన పద్యరత్నాలకు విశ్రాంత తెలుగు పండితులు గరుడాద్రి వనజకుమారి వద్య కుసుమాంజలి సమర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విష్ణుసహస్ర నామ సాంస్కృతికసమాఖ్యఉపాధ్యక్షులుమల్లెల పెద్దపుల్లారెడ్డి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర విశేష సంపర్క ప్రముఖ్ తూముకుంట ప్రతాప్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ శ్రీ గోదావిష్ణుసహస్రనామ పరివార్ వ్యవస్థాపక అధ్యక్షులు మారంనాగరాజగుప్తా, కె.వి.సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేతడాక్టర్ కె. వి. సుబ్బారెడ్డి, భరతమాత సేవా సమితి కార్యవర్గ సభ్యులు మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులువై. శివశంకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, నారాయణరెడ్డి, లావణ్య, శకుంతల, పద్మావతి, కాత్యాయనీ, శ్రీలక్ష్మి, వసుంధరమ్మ, ప్రమీల, రత్నమ్మ, వ్యాఖ్యాతజి. బలరామాచార్య, శ్రీ కూర్మక్షేత్రఅభివృద్ధి సమన్వయకర్త నరేశ్, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూధర్మ ప్రచారపరిషత్ఉమ్మడికర్నూలుజిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

ఒక నెల - ఒక గ్రామం - నాలుగు సందర్శనలు

కడూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభం
గ్రామానికి చేరిన అధికార యంత్రాంగం..
ప్రజల నుండి 16 అర్జీల స్వీకరణ

వరదయ్యపాలెం, మే 07(శ్రీచక్ర):రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో వరదయ్యపాలెం తహశీల్దార్ కార్యాలయం సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. "ఒక నెల – ఒక గ్రామం – నాలుగు సందర్శనలు" పేరుతో చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమంలో భాగంగా మే నెలకు కడూరు గ్రామాన్ని ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో మే నెలలో ప్రతి గురువారం కడూరు గ్రామ సచివాలయం వద్దే ''ప్రజా సమస్యల పరిష్కార వేదిక'' నిర్వహించనున్నారు. కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం తహశీల్దార్ సుధీర్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో కలిసి ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. భూ వివాదాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, త్రాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, స్మశానం దారి, తదితరు సామాజిక సంక్షేమ పథకాల వంటి పలు సమస్యలపై గ్రామస్తులు వినతిపత్రాలు అందజేశారు. అందులో రెవిన్యూ 13, పంచాయతీ రాజ్ 1, విద్యుత్ 1, వ్యవసాయం 1, సమస్యలు అందాయి. గ్రామ స్థాయిలోనే గుర్తించి వేగంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. అయితే అన్ని శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ కొన్ని శాఖలకు చెందిన అధికారులు గైర్హాజరు కావడం గ్రామస్తుల్లో అసంతృప్తిని కలిగించింది. ప్రజా సమస్యల పరిష్కార వేదికను పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలంటే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. మిగిలిన గురువారాల్లో కూడా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని తహశీల్దార్ సుధీర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోఎంఓ గున్నయ్య, అటవీ, హౌసింగ్, ఐసీడిఎస్, వైద్య, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, ఆయకట్టు ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రమాద, అనారోగ్య బాధితులకు వరం లాంటిది ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

వరదయ్యపాలెం మే 07(శ్రీ చక్ర) 9 మందికి రూ.4.11లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందించడం వరం లాంటిది అని అలాగే బాధితులను అన్నీ విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. గురువారం మధ్యాహ్నం పిచ్చాటూరు టీడీపీ కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన తొమ్మిది మంది బాధితులకు రూ.4.11 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఇందులో పిచ్చాటూరు కు చెందిన జి.శరవణ కు రూ.77,797/- లు, జి.సత్యమూర్తికి రూ.43,795/- లు, పార్టీబన్ కు రూ.35,000/- ల చెక్కులు అందించారు. అలాగే నారాయణవనం మండలానికి చెందిన టి. వీర రాఘవులు కు రూ.42,205/- లు, కే.శివకుమార్ కు రూ.18,000/- లు, కేవిబి పురం మండలానికి చెందిన కే.వెంకటేశ్వర్లు కు రూ.54,132/- లు విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఇక నాగలాపురం మండలానికి చెందిన ఎం.మునికృష్ణయ్య కు రూ.25,178/- లు, సత్యవేడు మండలం చెరివి గ్రామానికి చెందిన శ్రీనివాసులు కు రూ.57,376/- లు, శ్రీ కాళహస్తి ఎం.ఎం వాడకు చెందిన పీ.పద్మావతి కి రూ.57,239/- లు విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులు మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పద్దు రాజు, రవి రెడ్డి, డిల్లీ బాబు, మురళి, ఎస్.ఎమ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీ పెట్టండి... తిరగండి...వేచి వుండండి... వెంట పడద్దు అంటూ జిల్లా అధికారుల కాలయాపన
ప్రభుత్వ ప్రతిష్ట కు మచ్చ తేవద్దు!అర్జీ దారులకు విసుగు తెప్పించద్దు!!: గుత్తి త్యాగరాజు



సత్యవేడు, మే 07(శ్రీచక్ర):ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పి జి ఆర్ ఎస్ వ్యవస్థ? ఇప్పుడు ప్రజలలోనే ప్రశ్నార్థకంగా మారుతోందా? అని డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు అన్నారు. ఒక కొత్త అర్జీ పెట్టగానే, ఏడాది క్రితం పెట్టిన పాత అర్జీ వెలుగులోకి రావడం జిల్లా అధికార యంత్రాంగ పనితీరుపై తీవ్రమైన అనుమానాలకు తావిస్తోంది. సత్యవేడు మండలం లో ఓ వ్యక్తి04-05-2026న పి జి ఆర్ ఎస్ ద్వారా సమర్పించిన అర్జీతో, 20-05-2025న ఇచ్చిన పాత ఫిర్యాదు బయటపడటం సాధారణ విషయం కాదు. ఒక సంవత్సరం పాటు సమస్యను పరిష్కరించకుండా ఫైళ్లలో నిద్రపుచ్చి, కొత్త అర్జీ వచ్చిన తర్వాత మాత్రమే స్పందించడం అంటే వ్యవస్థ ఎంత నిర్లక్ష్యంగా పనిచేస్తోందో అర్థమవుతోంది. అర్జీదారుల వాదన మరింత ఆందోళనకరం. "సమస్య పరిష్కారం కాకపోగా, కార్యాలయాల్లో అవినీతి పెరుగుతోంది" అన్న వారి మాటలు ప్రభుత్వ ప్రతిష్టకే మచ్చ తెస్తున్నాయి. ఒక సాధారణ ప్రజా సమస్య పరిష్కారానికి నెలలు, సంవత్సరాలు పట్టడం? కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ప్రజలు విసిగిపోవడం? చివరకు ప్రభుత్వంపైనే విరక్తి కలగడం ప్రమాదకర సంకేతాలు. గత నాలుగు సంవత్సరాల్లో ఎనిమిది మంది కార్యదర్శులు బదిలీ కావడం కూడా పరిపాలనా అస్థిరతను చూపుతోంది. అధికారుల మార్పులు జరిగితే సమస్యలు కూడా మారిపోతాయా? లేక ప్రతి అధికారి వచ్చినప్పుడల్లా పాత ఫైళు మూలకు పోతున్నాయా? అన్న ప్రశ్నలకు సమాధానం కావాలి. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన పి జి ఆర్ ఎస్ ? ఇప్పుడు కొందరికి పరిహాసంగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. "అర్జీ పెట్టండి? తిరగండి? వేచి ఉండండి?" అనే ధోరణి కొనసాగితే ప్రజాస్వామ్యం లో ప్రజల నమ్మకం దెబ్బతింటుంది. అర్జీదారులు అవమానంగా ఫీల్ అవుతూ, "ప్రభుత్వాన్ని ఆశ్రయించడం తప్పా?" అనే స్థితికి చేరుకోవడం అత్యంత దురదృష్టకరం. జిల్లా అధికారులు ప్రజలతో వ్యవహరించే తీరు కూడా ప్రశ్నార్థకమే. ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి తిప్పించడం, బాధ్యతను ఒకరిపై మరొకరు నెట్టేయడం, స్పష్టమైన సమాధానం ఇవ్వకపోవడం వంటి చర్యలు ప్రజల్లో అసహనాన్ని పెంచుతున్నాయి. సమస్య పరిష్కారం కంటే ఫైలు కదిలిందా లేదా అన్నదే పెద్ద విషయంగా మారడం విచారకరం. ప్రభుత్వ పెద్దలు ఇలాంటి అంశాలను చిన్నచూపు చూడకూడదు. ఎందుకంటే ప్రజలకు ప్రభుత్వం అంటే మొదట కనిపించేది స్థానిక అధికారులు, కార్యాలయాలే. అక్కడే నిరాశ ఎదురైతే, ఆ అసంతృప్తి నేరుగా ప్రభుత్వంపైనే పడుతుంది. మంచి సంక్షేమ పథకాలు ఉన్నా, ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి కనిపించకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు తప్పదు. పి జి ఆర్ ఎస్ వ్యవస్థను కేవలం అర్జీలు స్వీకరించే వేదికగా కాకుండా, నిర్దిష్ట గడువులో ఫలితాలు ఇచ్చే బాధ్యతాయుత వ్యవస్థగా మార్చాల్సిన అవసరం ఉంది. పాత అర్జీలపై సమీక్ష, నిర్లక్ష్య అధికారులపై చర్యలు, పారదర్శక ట్రాకింగ్ వ్యవస్థ? ఇవన్నీ అత్యవసరం. ప్రజల అర్జీలు ఫైళ్లలో కాదు? పరిష్కారాల్లో కనిపించినప్పుడే ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుంది.

టీడీపీ నేత వాసు రెడ్డి తండ్రి భౌతిక కాయానికి ఎమ్మెల్యే ఆదిమూలం నివాళి

వరదయ్యపాలెం మే 07(శ్రీచక్ర)పిచ్చాటూరుకు చెందిన తెలుగుదేశంపార్టీ నేత సీవాసురెడ్డితండ్రి శివలింగ రెడ్డి గురువారంఉదయం పరమపదించారు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం పిచ్చాటూరు లోని మృతుని స్వగృహానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేరుకొని శివలింగ రెడ్డి భౌతికకాయానికి నివాళి అర్పించారు. అనంతరం మృతుని కుమారులు కర్ణ రెడ్డి, వాసు రెడ్డి లతో పాటు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చి, తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పద్దు రాజు, రవి రెడ్డి, డిల్లీ బాబు, మురళి, ఎస్.ఎమ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కల ఆపరేషన్లకు తాత్కాలిక బ్రేక్-

నంద్యాల. మే 7 : పట్టణంలో నిర్వహించాల్సిన కుక్కల కూని (స్టెరిలైజేషన్) ఆపరేషన్లను ఒక నెల పాటు వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుక్కల కూని ఆపరేషన్ థియేటర్‌లో అవసరమైన చిన్నపాటి మరమ్మతులు చేపట్టాల్సి ఉందని, అలాగే వీధి కుక్కలను పట్టుకునే సిబ్బందిని మరింత పెంచే చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. .పట్టణంలో వీధి కుక్కల సమస్యను నియంత్రించేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తోందని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు.

అన్న క్యాంటీన్ నిర్వాహకులపై కమిషనర్ అసహనం సూపర్వైజర్ తొలగింపునకు ఆదేశం

కర్నూలు, మే 7 (శ్రీచక్ర): నగరంలోని వై. జంక్షన్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ నిర్వాహకులపై నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అసహనం వ్యక్తం చేశారు. గురువారం ఆయన క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గతంలో తనిఖీ చేసిన సమయంలో సైతం, ప్రస్తుతం సైతం టోకెన్ల కౌంటర్ వద్ద నిర్వాహకుడు అందుబాటులో లేకపోవడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అన్న క్యాంటీన్ల సిటీ సూపర్వైజర్‌కు ఫోన్ చేసి, సంబంధిత నిర్వాహకుడిని మార్చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అన్న క్యాంటీన్లకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజలు అధిక సంఖ్యలో వస్తున్నారని నిర్వాహకులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. టోకెన్ల పంపిణీ, భోజన వడ్డనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సూచించారు.

తాగునీటి సమస్య రాకుండా నిరంతర పర్యవేక్షణ నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

కర్నూలు, మే 7 (శ్రీచక్ర): నగరంలో వేసవి దృష్ట్యా ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. గురువారం ఆయన అశోక్ నగర్ పంప్ హౌస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల 600 ఎంఎం పైప్‌లైన్ మరమ్మత్తులకు గురికాగా, కేవలం 5 గంటల్లోనే మరమ్మత్తులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా సమర్థవంతంగా పనిచేసిన అధికారులను కమిషనర్ అభినందించారు. నీటి నాణ్యతలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జలవనరుల శాఖతో సమన్వయం చేసుకుంటూ నగరంలో నీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎప్పుడూ అందుబాటులో ఉంటూ లీకేజీలను వెంటనే గుర్తించి అరికట్టాలని ఆదేశించారు. స్కాడా వ్యవస్థ సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. అంతకుముందు 7వ శానిటేషన్ డివిజన్‌లోని అశోక్ నగర్ ప్రాంతంలో మస్టర్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ జనార్ధన్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు

నంద్యాల రైల్వే ప్రయాణికులకు శుభవార్త నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల, మే 7 (శ్రీచక్ర): గత కొద్ది కాలంగా ఎదురు చూస్తున్న గుంతకల్లుబి మార్కాపురం రైలు ఏర్పాటు ప్రారంభంకు దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం తెలిపారు. ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం గుంతకల్లులో రైలు మొదలై నంద్యాలకు సాయంత్రం 4 గంటలకు వస్తుందన్నారు. ఈ ట్రైన్ గుంతకల్ లో ప్రతి రోజు సాయంత్రం బయలు దేరి నంద్యాలకు 8:30 కు చేరుకొని మార్కాపురం రోడ్డుకు రాత్రి 10:30 కు చేరుకుంటుందని, తిరుగు ప్రయాణంలో మార్కాపురంలో ఉదయం4:30 గంటలకు స్టార్ట్ అవుతుందని, నంద్యాలకు 7:30 కు చేరుకొని గుంతకల్ కు 10:30 కి చేరు కుంటుందన్నారు. గత కొద్ది కాలంగా నంద్యాల నుంచి గుంతకల్ కి పగటి పూట ఎటువంటి ట్రైన్ సౌకర్యం కూడా అందుబాటులో లేదని గమనించిన తాను భారత పార్లమెంట్ లో ప్రస్తావించానన్నారు, అందుకు రైల్వే మినిస్టర్ అశ్విని వైష్ణవ్ ఈ ట్రైన్ ను ఏర్పాటును పరిశీలిస్తాం అని హామీ ఇచ్చారని, ఆ హామీ మేరకు ఈ నెల 12 వ తేదీ గుంతకల్లు– మార్కాపురం వరకు కొత్త రైలు నడుస్తుందని, ఈ నెల 12 వ తేదీ సాయంత్రం 4 గంటలకు నంద్యాల రైల్వే స్టేషన్ లో ప్రజల సమక్షంలో ఈ రైలును ప్రారంభిస్తున్నామని, గుంతకల్లు వైపు పగటి పూట వెళ్లే నంద్యాల జిల్లా రైలు ప్రయాణికుల మేలు జరుగుతుందని, తన విన్నపాన్ని అంగీకరించి ఈ కొత్త రైలు మంజూరు చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

రాత్రి వేళల్లో విజిబుల్ పోలీసింగ్ కట్టుదిట్టం

నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు - ఏటీఎం కేంద్రాల వద్ద గట్టి నిఘా



కర్నూలు, మే 7 (శ్రీచక్ర): జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా నేరాల నియంత్రణతో పాటు అనుమానాస్పద వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. బుధవారం రాత్రి నుండి తెల్లవారు జాము వరకు కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్ డివిజన్ లలో విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, కర్నూలు ఒకటవ పట్టణ సిఐ మారుతి శంకర్, ఆదోని తాలుకా సిఐ నల్లప్ప, ఆస్పరి సిఐ శ్రీనివాస నాయక్ ఆధ్వర్యంలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. బ్లూ కోల్ట్స్ బృందాలు మరియు క్యూఆర్టీ పోలీసు బృందాలు పాల్గొని కట్టుదిట్టంగా విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు.అనుమానితుల వేలిముద్రలను సేకరించారు. డ్రంక్ ఉ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఏటీఎం కేంద్రాల వద్ద పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఏటీఎంల వద్ద అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిగా ఉంచారు. రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎక్కడైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 112 కు లేదా డయల్ 100కు గాని సమాచారం ఇవ్వాలని సూచించారు.

అల్లూరి సీతారామరాజు త్యాగస్ఫూర్తి భావితరాలకు ఆదర్శం :డిప్యూటీ కలెక్టర్ ప్రసన్నలక్ష్మి

కర్నూలు, మే 7 (శ్రీచక్ర): జిల్లా యువ జన సంక్షేమ శాఖ సెట్కూరు మరియు జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నందు మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు వర్ధంతి సభను నిర్వహించడ మైనది. ఈ సందర్భంగా అల్లూరి సీతా రామరాజు చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనం తరం జరిగిన సమావేశంలో పలువురు ప్రముఖులు అల్లూరి సేవలను స్మరిం చుకున్నారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రసన్నలక్ష్మి మాట్లా డుతూ అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహనీయుడని పేర్కొ న్నారు. గిరిజనులపై బ్రిటీష్ పాలకులు సాగించిన దమనకాండను ఎదుర్కొం టూ, వారి హక్కుల కోసం ప్రాణ త్యాగం చేసిన యోధుడిగా అల్లూరి చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. కేవలం 27 ఏళ్ల వయసులోనే బ్రిటీష్ సామ్రాజ్యాన్ని సవాలు చేస్తూ మన్యం ప్రజలలో ధైర్యసాహసాలు నింపారని కొనియాడారు. యువత అల్లూరి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ సేవకు కట్టుబడి ఉండాలని పిలుపుని చ్చారు. సెట్కూర్ సీఈఓ డా. కె. వేణ ుగోపాల్ మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తూ యువతలో దేశభక్తి పెంపొందిం చేందుకు కృషి చేస్తోందన్నారు. జిల్లా వర్యాటక శాఖ అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు జీవితం త్యాగానికి, ధైర్యానికి ప్రతీక అని అన్నారు. ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుల స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచిం చారు.రాష్ట్ర సాగర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ ఎల్.వి. ప్రసాద్ మాట్లాడుతూ, గిరిజనుల అభ్యున్నతి కోసం అల్లూరి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఆయన త్యాగం భావితరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు.ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ, గిరిజన సమాజం కోసం పోరాడిన గొప్ప నాయకుడు అల్లూరి అని తెలిపారు. గిరిజన యువత ఆయన స్ఫూర్తితో విద్య, సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు. ఏపీ ఆర్టీసీ ఉద్యోగుల సంఘం నాయకుడు వెంకటేష్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం అల్లూరి చేసిన పోరాటం ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమని అన్నారు. యువతలో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందాలని ఆకాంక్షించారు. బడుగుల సంక్షేమ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాద్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల కోసం పోరాడిన మహానేతగా అల్లూరి గుర్తుండిపోతారని తెలిపారు. సమాజంలో సేవాభావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.డీవీఎంసీ సభ్యులు గుడివిల్లి సురేందర్, జి. మల్లట్టి, మధు నాయక్ మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.గిరిజన యువజన సంఘం అధ్యక్షుడు యోగేష్ నాయక్ మాట్లాడుతూ, గిరిజనుల హక్కుల పరిరక్షణలో అల్లూరి చూపిన మార్గం నేటికీ ప్రేరణనిస్తోందన్నారు. యువత సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. టి.ఎస్.ఎఫ్ నాయకుడు రాము రాథోడ్ మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు జీవితం ధైర్యం, త్యాగం, నాయకత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెట్కూర్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, యువజన సంఘాల ప్రతినిధులు, గిరిజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

తిరుపతి ఎకనామిక్ రీజియన్‌కు సంబంధించిన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి:జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

కర్నూలు, మే 07 (శ్రీచక్ర): తిరుపతి ఎకనామిక్ రీజియన్‌కు సంబంధించిన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో తిరుపతి ఎకనామిక్ రీజియన్ ఏర్పాటు అంశం పై జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి ఎకనామిక్ రీజియన్‌కు సంబంధించిన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని అందుకు అవసరమైన డేటాను సిద్ధం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ పరిశ్రమలు, ంఖఎఎఅ, ఉపాధి, ఖీఃః, టూరిజం అధికారులను ఆదేశించారు. తిరుపతి ఎకనామిక్ రీజియన్ తిరుపతిలో ప్రారంభమైంది కాబట్టి, అక్కడి అధికారులతో సంప్రదింపులు జరిపి సిద్ధంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో ఆర్ అండ్ డి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, సి పి ఓ భారతి, పరిశ్రమల శాఖ జీఎం అశోక్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, ఉపాధి కల్పన అధికారి దీప్తి, టూరిజం అధికారి లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బంది కలిగిస్తేకఠిన చర్యలు..-మఠం పీఠాధిపతుల హెచ్చరిక

మంత్రాలయం, మే 7,(శ్రీచక్ర) : భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలిగించినా సహించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ సిబ్బందిని హెచ్చరించారు. గురువారం ఆయన మఠం సిబ్బందితో కలిసి పరిమళ ప్రసాద వితరణ కేంద్రం, అన్నపూర్ణ భోజనశాల, విఐపి భోజనశాల, సర్వదర్శనం క్యూలైన్లను ఆకస్మికంగా పరిశీలించారు.ప్రసాదాల నాణ్యత, పరిశుభ్రత, భక్తులకు అందుతున్న సౌకర్యాలను స్వయంగా తనిఖీ చేశారు. వంటశాల సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. మంత్రాలయానికి వచ్చే ప్రతి భక్తుడూ సంతృప్తితో వెళ్లాలని, సేవా భావంతో పని చేయాలని ఆదేశించారు. భక్తుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని స్పష్టం చేశారు.స్వామీజీ వెంట మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, ప్రధాన అర్చకులు, అధికారులు ఉన్నారు.

విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు వర్ధంతి ఘనంగా నివాళులర్పించిన అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా , కృష్ణమోహన్

కర్నూలు, మే 7 (శ్రీచక్ర): కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణ మోహన్ లు ?జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు గారి వర్ధంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా గురువారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా మాట్లాడుతూ అల్లూరి సీతరామరాజు వంటి మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, దేశ సేవలో ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన ధీశాలి అల్లూరి సీతరామరాజు అని, సాయుధ పోరాటం ద్వారానే స్వేచ్ఛ సాధ్యమని నమ్మిన మహనీయుడన్నారు. గిరిజనుల హక్కుల కోసం, వారిపై జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా మన్యం ప్రజలను ఏకం చేశారన్నారు. అల్లూరి సీతారామరాజు చూపిన ధైర్యం, దేశభక్తి ప్రతి భారతీయుడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐలు నారాయణ, జావేద్, ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా దామోదర సంజీవయ్య వర్ధంతి వేడుకలు,

ఎమ్మిగనూరు, మే, 7 (శ్రీ చక్ర) :–ఎమ్మిగనూరు పట్టణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలనరసన్నస్వగృహం నందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దళిత మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ దామోదరం సంజీవయ్య 54వవర్ధంతినిమాలమహానాడుఆధ్వర్యంలోస్వర్గీయ దామోదర్ సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భం గా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న మాట్లాడుతూ స్వర్గీయ దామోదరం సంజీవయ్య సామాన్య కుటుంబం నుంచి వచ్చి తన కష్టంతో, ప్రజాసేవలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దళిత ముఖ్యమంత్రిగా ఎదిగినమహానేతఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమని, రాజకీయాల్లో పదవులుప్రజలకుసేవ చేయడానికి మాత్రమే అన్న నమ్మకంతో పని చేసిన గొప్ప నాయకుడు స్వర్గీయ దామోదర్ సంజీవయ్య అని తెలిపారు. బడుగు, బలహీనవర్గాలఅభ్యున్నతికిఆయనచేసినసేవలుచిరస్మరణీయమని తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం, దళితుల హక్కుల కోసం ఎదగగలడని నిరూపించిన గొప్ప వ్యక్తిత్వం దామోదర్ సంజీవయ్య అని తెలిపారు. అలాంటి మహానేతను మరవకూడదని వారి యొక్క ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయ హక్కుల్లో దళితులకు సముచిత స్థానం కల్పించారంటే సంజీవయ్య ఆలోచనలను ఆచరణలో పెట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బుడుమెద్దుల రవిచంద్ర, అడ్వకేట్ ఎద్దుల చెన్నయ్య, తెలుగు వెంకటేష్, వడ్డే రాజు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీ లో పథకాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

మంత్రాలయం,మే 7,(శ్రీచక్ర): రాజస్థాన్ లో ఇండియన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలు సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులకు మంత్రాలయం మండలపరిధిలోని మాధవరం గ్రామంలోని తెదేపా కార్యాలయంలో మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఆదేశాల మేరకు మంచాల సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి గురువారం శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువత జాతీయ స్థాయిలో రాణించడం ఎంతో ఆనందంగా ఉంది. కష్టపడి సాధన చేస్తే మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు చిన్న నాగయ్య ఇండియన్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించగా, వినయ్ బ్రాంజ్ మెడల్, నరసింహులు సిల్వర్ మెడల్ అందుకొని నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచారన్నారు. భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు నరసింహ రాజు , రవీంద్ర ఉన్నారు.

దుపు తప్పి బస్సును ఢీకొట్టిన ద్విచక్ర వాహనం తీవ్ర గాయాలు

మార్కాపురం మే 7 (శ్రీచక్ర)మార్కాపురం రైల్వే స్టేషన్ నేషనల్ హైవే 565 పై రాయవరం ఎస్టేట్ వద్ద.రోడ్డు.ప్రమాదం.చోటుచేసుకుంది. భారత్ పెట్రోలియం బంక్ సమీపంలో ఆగి ఉన్న ఎస్ఎల్వీటి బస్సును వెనకవైపు నుంచి ఓ ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తికి గాయాలు అయ్యాయి. సంఘటన జరిగిన సమయంలో బస్సు నిలిపి టైర్లు మార్చుకుంటూ ఉన్నారుఈ క్రమంలో వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం అదుపు తప్పి బస్సును ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి తీవ్ర గాయాలు కావడంతోస్థానికులు 108 సమాచారం ఇచ్చి క్షతగాత్రుని ఏరియా హాస్పిటల్ తరలించారు

జంకే చెన్నారెడ్డి గారి మృతికి నివాళులు అర్పించిన మాజి ఎమ్మెల్యేలు అన్నాజంకే

మార్కాపురం మే 7 (శ్రీ చక్ర)మార్కాపురం మండలం వేములకోట గ్రామం నందు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన జంకే చెన్నారెడ్డి(85) గపార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన గిద్దలూరు.మాజిశాసన సభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు మరియు మార్కాపురం మాజి శాసనసభ్యులు జంకే వెంకటరెడ్డి మరియు తదితరులు నివాళులు అర్పించారు

గుంతకల్లు,గిద్దలూరు .మార్కాపురం రోడ్డు మధ్య కొత్త రైలు

మార్కాపురం మే 7 (శ్రీచక్ర)మార్కాపురం ఈనెల 13వ తేదీ నుంచి దక్షిణ మధ్య రైల్వే అధికారులు గుంతకల్లు, మార్కాపురం రోడ్డు రైల్వే స్టేషన్ మార్గాల మధ్య ప్రతిరోజు ప్యాసింజర్ రైలు నడిపేందుకు సిద్ధమయింది. 57407/ 57408 నంబర్ తో నడిచే ఈ రైలు గుంతకల్లు, మద్దికేర, పెండేకల్లు, డోన్, రంగాపురం, బేతంచెర్ల, పాణ్యం, నంద్యాల, గాజులపల్లి, దిగువమెట్ట, గిద్దలూరు, సోమిదేవిపల్లి, జగ్గంబట్ల కృష్ణాపురం, కంభ, తర్లుపాడు రైల్వే స్టేషన్లలో ఆగుతూ మార్కాపురం రైల్వే స్టేషన్ కి చేరుకుంటుంది. ప్రతిరోజు గుంతకల్లులో సాయంత్రం 5:30 కి బయలుదేరి రాత్రి 11:30 కి మార్కాపురం చేరుకుంటుంది. మార్కాపురం రోడ్డులో ప్రతిరోజు తెల్లవారుజామున 4:30 నిమిషాలకు బయలుదేరి ఉదయం 10: 30 నిమిషాలకు గుంతకల్లు చేరుతుంది.

నవోదయ పరీక్షలో 71వ ర్యాంకు సాధించి సత్తా చాటిన మోడరన్ విద్యార్థి.

రామచంద్రపురం, మే7(శ్రీచక్ర) ప్రతిష్టాత్మక నవోదయ పరీక్షా ఫలితాల్లో మోడరన్ విద్యాసంస్థల 8 వ తరగతి విద్యార్థి చిట్టూరి శివ సుభాష్ ప్రసాద్ 71 వ ర్యాంక్ సాధించినట్లు కరస్పాండంట్ డాక్టర్ లయిన్ జి. వి. రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతిష్టాత్మక నవోదయ పోటీ పరీక్షల్లో సుభాష్ ప్రసాద్ అత్యుత్తమ ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు.తమ విద్యార్థులకు అకాడమిక్ సిలబస్ తో పాటు వివిధ పోటీ పరీక్షలకు స్కూల్ స్థాయి నుండే అత్యుత్తమ శిక్షణ అందజేస్తున్నట్లు అకాడమిక్ డైరెక్టర్లు ఎ.రమాదేవి, ఆర్. ఉమాదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుభాష్ ప్రసాద్ ని అధినేత జి.వి.రావు, అకాడమిక్ డైరెక్టర్లు రమాదేవి, ఉమాదేవి, మోడరన్ స్టాఫ్ అభినందించారు.

శక్తి యాప్ తో మహిళలకు భద్రత ఎస్సై విశ్వనాథరెడ్డి

మార్కాపురం మే 7 (శ్రీ చక్ర)మార్కాపురం..నేరాలపైవిద్యార్థినులు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, తమ భద్రత తమ చేతుల్లోనే ఉందని, అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా ఒక్క క్లిక్‌తోనే పోలీసుల సహాయం పొందవచ్చని, అలాగే తమ లొకేషన్‌ను వెంటనే పోలీసులతో పంచుకోవచ్చని మార్కాపురం పట్టణ ఎస్సై విశ్వనాథరెడ్డి విద్యార్థునులకు వివరించారు. గురువారం స్థానిక ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ ఎక్కడైన మహిళలు ఒంటరిగా ఉండి ఇతరులతో ఇబ్బందులు పడే పరిస్థితులు తలెత్తినప్పుడు శక్తి టీమ్‌కు సమాచారం అందించాలన్నారు. ఎవరైనా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, అఘాయిత్యాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళల భద్రతకై ప్రభుత్వం చేపడుతున్న చర్యలను, శక్తి యాప్ గురించి, బాల్య వివాహాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు. మహిళలు గృహహింసకు గురైనప్పుడు చేయవలసిన చర్యలను ఆయన వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ శంకర్ బాబు మాట్లాడుతూప్రతి మహిళ తమ ఫోన్ లో శక్తి యాప్‌ను డౌనలోడ్ చేసుకుంటే ఆపదల సమయంలో పోలీసుల సాయం పొందవచ్చని అన్నారు. హింసాత్మక ఘటనల నుంచి మహిళలు రక్షణ పొందవచ్చని అన్నారు. ఏదైనా ప్రమాదం తలెత్తితే యాప్ ఓపెన చేసి ఎస్ఓఎస్ బటనను నొక్కితే.. బాధితులు ఉన్న లోకొషనను పోలీసులు గుర్తించి, తక్షణమే స్పందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, శక్తి టిమ్ సభ్యులు విద్యార్థునులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్. ఏలూరి రామచంద్రారెడ్డి

మార్కాపురం మే 7 (శ్రీ చక్ర)మార్కాపురం:×స్వాతంత్ర్యం అనంతరం దేశంలో అనేక మంది ప్రధానమంత్రులు పాలించినప్పటికీ అభివృద్ధి పరిమితంగానే జరిగిందని, అయితే ప్రధాని ఔజీతీవనితతీజీ ఓనీటతి నాయకత్వంలో భారత్ గణనీయమైన అభివృద్ధి సాధించిందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మార్కాపురంజిల్లాయర్రగొండపాలెం నియోజకవర్గంలోని పుల్లలచెరువు మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన బీజేపీ కార్యకర్తల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో రహదారి వ్యవస్థను విస్తృతంగా అభివృద్ధి చేసిన ఘనత ప్రధాని వోడీకే దక్కుతుందని ఆయన అన్నారు. గతంలో హైదరాబాద్ నుంచి యర్రగొండపాలెం చేరుకోవడానికి దాదాపు 10 గంటల సమయం పట్టేదని, ప్రస్తుతం జాతీయ రహదారుల అభివృద్ధితో అదే ప్రయాణం నాలుగు గంటల్లో పూర్తవుతోందని తెలిపారు. రైల్వే మరియు విమాన రవాణా రంగాల్లో కూడా కేంద్ర ప్రభుత్వం విశేష మార్పులు తీసుకొచ్చిందని, దీనివల్ల రైతులు తమ పంటలను దేశంలోని వివిధ మార్కెట్లకు తరలించి మెరుగైన ధరలు పొందుతున్నారని పేర్కొన్నారు. అలాగే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని "వికసిత భారత్"గా తీర్చిదిద్దడం ప్రధాని మోడీ లక్ష్యమని వెల్లడించారు. కరోనా మహమ్మారి సమయంలో దేశ శాస్త్రవేత్తలు, ఫార్మా సంస్థలను సమన్వయం చేసి వ్యాక్సిన్ తయారీకి కేంద్ర ప్రభుత్వం కృషి చేసిందని, ప్రపంచంలోని కోట్లాది మందికి వ్యాక్సిన్ అందించడంలో భారత్ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీ విజయాలకు ప్రధాని మోడీ అభివృద్ధి నినాదమే కారణమని, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలు బీజేపీకి మద్దతు తెలుపుతున్నారని అన్నారు.నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, వెనుకబడిన పుల్లలచెరువు ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. జిల్లాలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. జిల్లాకు జీవనాడిగా ఉన్న వెలిగొండ ప్రాజెక్టు పనులను కూటమి ప్రభుత్వం వేగవంతం చేసిందని, త్వరలో ప్రాజెక్టు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో జాతీయ రహదారులు, కేంద్ర సంస్థల పెట్టుబడులు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నారు రమేష్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి సంధి రెడ్డి బాల వెంకటరెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి నల్లబోతుల వీరాంజీ యాదవ్, పుల్లలచెరువు మండల బీజేపీ అధ్యక్షుడు నక్కా యోగేశ్వర్, ఉపాధ్యక్షుడు ఆవుల బ్రహ్మారెడ్డి, మండల కార్యదర్శి తమ్మినేని వెంకటేశ్వర రెడ్డి, కార్యకర్తలు తోంట్ల ఎల్లారెడ్డి, దూదేకుల చిన్నయోగయ్య, నారు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన్యం వీరుడు "అల్లూరి" త్యాగం నేటి తరానికి ఆదర్శం అల్లూరి సీతారామరాజు వర్ధంతికి ఘన నివాళులు.

రామచంద్రపురం, మే7 (శ్రీచక్ర)విప్లవ వీరుడు, స్వాతంత్ర సమరయోధుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ పాలకుల గుండెల్లో దడ పుట్టించిన మహా విప్లవ వీరుడని కొనియాడారు. స్వాతంత్ర సంగ్రామంలో ఆయన చేసిన త్యాగం, ధైర్యసాహసాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. గిరిజనుల హక్కుల కోసం, దేశ స్వేచ్ఛ, స్వాతంత్రం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు అల్లూరి అని పేర్కొన్నారు. యువత అల్లూరి సీతారామరాజు జీవితం నుంచి దేశభక్తి, సేవాభావం, ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. స్వార్థరహిత సేవతో ప్రజల కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడం ద్వారా భావితరాలకు స్ఫూర్తి లభిస్తుందని వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. అనంతరం పార్టీ నాయకులు అల్లూరి సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు చందమామ వాసు, ఎస్ కే పి పి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సలాది నాయుడు, క్లస్టర్ ఇంచార్జి కంచుమర్తి బాబురావు, కో క్లస్టర్ ఏలూరు ఏసుదాసు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు దంగేటి గౌరీ శంకర్, నియోజకవర్గ టిఎన్టియుసి ప్రెసిడెంట్ బాల శివరామకృష్ణ, 12వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, సిరిగినీడి దుర్గాప్రసాద్, ఉట్రుమిల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, త్రీ మెన్ కమిటీ డైరెక్టర్ సుంకర చినకాపు, యూనిట్ ఇంచార్జ్ కేత శ్రీనివాస్, నీటి సంఘం అధ్యక్షులు మేక జానకి రామయ్య, 15వ బూత్ ఇంచార్జ్ గొర్రెల శ్రీను, వేగం పేట యూనిట్ ఇంచార్జ్ కొమరన్న శ్రీనివాసరావు, పిల్లి శ్రీను కుడివూడి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ద్రాక్షారామంలో బిజెపి శ్రేణులు ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

రామచంద్రపురం, మే7 (శ్రీచక్ర)కాశ్మీర్ పహల్గామలో జరిగిన పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా ప్రధాని మోదీ సూచన మేరకు ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ దళాల మహిళా అధికారుల నాయకత్వంలో చేపట్టిన ఆపరేషన్ సిందూర్ మే 7 వ తేదీకి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ద్రాక్షారామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో వక్తలు మాట్లాడుతూ ఉగ్రవాదంపై భారత్ రాజీ లేని ధోరణికి సాక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ నిలిచిందని భారతీయ సైనికులకు సంఘీభావంగా ఈ ర్యాలీలో నిర్వహించినట్లు బిజెపి నాయకులు తెలియజేశారు.ఈ ర్యాలీలో మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ బిజెపి సీనియర్ నాయకులు,అనకాపల్లి జిల్లా బిజెపి ఇంచార్జి కర్రి చిట్టిబాబు, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి వుల్లెల రామమూర్తి, ఓ.బి.సి నాయకులు ఇంధన సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పెయ్యల రాంబాబు,మండల కిసాన్ మోర్చ నాయకులు రాయుడు రామకృష్ణ తదితర బిజెపి నాయకులు, ఆర్.ఎస్.ఎస్ నాయకులు బి.వి.బి.ఎల్ నారాయణ, వేలంపాలెం వేద పాఠశాల రవి, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

రైతులకు ఇబ్బందులు లేకుండా కూటమి ప్రభుత్వం చర్యలు.కోలంక గ్రామంలో రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ.

కాజులూరు, మే 7(శ్రీచక్ర) కూటమి ప్రభుత్వం వ్యవసాయం, అనుబంధ రంగాలకు పెద్దపీట వేస్తుందని మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. కాజులూరు మండలం కోలంక గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో రైతులకు కొత్త పట్టాదారు పాసుబుక్కులను సత్యం,తహసిల్దార్ గెడ్డం రవీంద్రనాథ్ ఠాగూర్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో చోటుచేసుకున్న అవకతవకలు, రైతుల ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం రీ-సర్వే నిర్వహించి, అనంతరం రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుబుక్కులను రైతులకు అందజేస్తోంద న్నారు. రైతుల కోసం ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి, ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. 24 గంటల్లోగా రైతులకు నగదు చెల్లింపులు చేస్తున్నామని వెల్లడించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ కాజులూరు మండలంలో సుమారు 1900 మంది రైతులకు పట్టాదారు పాసుబుక్కులు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమం కోసం గ్రామసభలు నిర్వహించి రైతుల ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేసి పాసుబుక్కులు అందజేస్తున్నామని చెప్పారు. ఈ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించేందుకు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గురువారం కోలంక గ్రామంలో 110 మంది రైతులకు వట్టాదారు పాసుబుక్కులు వంపిణీ చేశామని, ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ గ్రామసభలో డిప్యూటీ తహసిల్దార్ ఎం. శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు, మండల జనసేన అధ్యక్షుడు బొండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహనా యుడు,కోటిపల్లి డిసి దాట్ల విజయ గోపాల రాజు,కోలంక గ్రామ కమిటీ అధ్యక్షుడు దాట్ల బుచ్చిబాబు రాజు,మాజీ సహకార సంఘ అధ్యక్షుడు దంతులూరి వెంకట నరసింహ రాజు, మాజీ సహకార సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రామచంద్ర రాజు, దూడల రామగంగారావు, దంతులూరి వంశీ గ్రామ రెవెన్యూ అధికారులు సూర్యనారాయణమూర్తి ,ధరణి పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

"ఉచిత కంటి" వైద్య శిబిరంలో 19 మం దికి ఆపరేషన్లు !

పత్తికొండ మే7 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థులు మరియు యువ స్పందన సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచి త కంటి వైద్య శిబిరంలో 19 మందికి కం టి ఆపరేషన్లు జరిగాయని ఆసుపత్రి ని ర్వాహకులు అరులు తెలిపారు.గురువా రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జ రుగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరం యందు వైద్య పరీక్షల అనంతరం ఆప రేషన్లు చేయించుకున్న వారికి సలహా లు,సూచనలు అందించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగళూ రు చిట్టెం హనుమాన్ ప్రసాద్,చెన్నై శం కర నేత్రాలయ ఆసుపత్రి సహకారంతో అత్యాధునిక పరికరాలతో ఎనిమిది రో జుల నుండి కంటి వైద్య పరీక్షలు మరి యు నాలుగు రోజుల నుండి కంటి ఆప రేషన్లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నా రు.అనంతరం పత్తికొండ ఎస్బిఐ చీఫ్ మేనేజర్ జానకిరామయ్య అన్నదానం మరియు తుగ్గలి మాజీ ఎంపీపీ గురు స్వామి మజ్జిగ పంపిణీ చేశారు.అనం తరం వారు మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంతాలలో ఉచిత కంటి వైద్య పరీక్ష లు,ఆపరేషన్లు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఉ చిత కంటి వైద్య శిబిరంలో దాదాపు 75 మం దికి వైద్య పరీక్షలు నిర్వహించారని యు వ స్పందన సొసైటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి వీరేశ ప్ప,యువ స్పందన సొసైటీ అధ్యక్ష, ఉ పాధ్యక్షులు సురేంద్ర,లక్ష్మన్న,సెక్రటరీ నా గరాజు,సభ్యులు మధు,రమేష్,గిరి,రా జేశ్వరి,వాలంటీర్లు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.నేడు ఆపరేషన్లు మాత్రమే.గత వారం రోజులుగా వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి మా త్రమే శుక్రవారం ఆపరేషన్లు జరుగుతా యని పూర్వ విద్యార్థి వీరేశప్ప,యువ స్పందన సభ్యులు సురేంద్ర,లక్ష్మన్న, నా గరాజు తెలిపారు

రఘువీరాకు రాజ్యసభ...?

అనంతపురం, మే 7, ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి ప్రారంభం అయింది. జూన్లో నలుగురు రాజ్యసభ సభ్యులు ఏపీ నుంచి పదవీ విరమణ చేయనున్నారు. అయితే ఆ నాలుగు పదవులు కూడా కూటమికి దక్కనున్నాయి. ఎందుకంటే ఏపీలో కూటమి ఏకపక్షంగా బలంగా ఉంది. అందుకే ఆ నాలుగు పదవులు కూటమి ఖాతాలో పడనున్నాయి. అయితే అనూహ్యంగా ఏపీకి చెందిన ఓ కాంగ్రెస్ నేతకు రాజ్యసభ పదవి దక్కనున్నట్లు పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగిన ఆ నేత ప్రస్తుతం.. ఏఐసీసీలో చోటు దక్కించుకున్నారు. ఆయనకు రాజ్యసభ పదవి దక్కడం ఖాయమన్న టాక్ నడుస్తోంది. అయితే అది ఏపీ నుంచి కాదు. కర్ణాటక నుంచి ఆయన నామినేట్ కానున్నట్లు తెలుస్తోంది. ఆయనే నీలకంఠాపురం రఘువీరారెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజీ మంత్రిగా వ్యవహరించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. ప్రస్తుతం ఏఐసీసీ మెంబర్ గా ఉన్న ఆయనకు ఈసారి రాజ్యసభ ఛాన్స్ తప్పదు అన్న టాక్ నడుస్తోంది.ఉమ్మడి అనంతపురం జిల్లా మడకశిర నియోజకవర్గం నుంచి తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించారు రఘువీరారెడ్డి. 1985లో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ఆయన స్వల్పకాలంలోనే ఎమ్మెల్యే అయ్యారు. 1989లో తొలిసారిగా మడకశిర నియోజకవర్గం నుంచి గెలిచారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి మంత్రివర్గంలో పశుసంవర్ధక శాఖ మంత్రిగా పదవి చేపట్టారు. 1994 ఎన్నికల్లో మాత్రం ఓడిపోయారు. 1999లో రెండోసారి గెలిచారు. 2004లో గెలిచి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి అయ్యారు. 2009లో సైతం కళ్యాణదుర్గం నుంచి పోటీ చేసి గెలిచారు రఘువీరారెడ్డి. మూడోసారి మంత్రి పదవి చేపట్టారు. రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి క్యాబినెట్లలో కొనసాగుతూ వచ్చారు. రాష్ట్ర విభజనతో చాలామంది కాంగ్రెస్ పార్టీ నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఇతర పార్టీల్లో చేరిపోయారు. రఘువీరారెడ్డి మాత్రం ఆ పని చేయలేదు. పైగా ఏపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం ఏఐసీసీ మెంబర్గా కొనసాగుతున్నారు.అనంతపురం జిల్లా బెంగళూరుకు దగ్గరగా ఉంటుంది. కర్ణాటక రాజకీయాల్లో అక్కడ నేతలు యాక్టివ్ గా ఉంటారు. ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కర్ణాటకలో కాంగ్రెస్ ఇన్చార్జిగా కూడా కొన్ని నియోజకవర్గాలకు వ్యవహరించారు రఘువీరారెడ్డి. బెంగళూరు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో పర్యటనలు చేసి ఎన్నికల ప్రచారం చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. అందుకే ఇప్పుడు కర్ణాటక నుంచి రాజ్యసభకు రఘువీరారెడ్డిని ప్రమోట్ చేస్తారని తెలుస్తోంది. ఆ రాష్ట్రం నుంచి నాలుగు రాజ్యసభ పదవులు ఖాళీ అవుతున్నాయి. అందులో మూడు పదవులు కాంగ్రెస్ కూటమికి దక్కడం ఖాయం. అందుకే రఘువీరా పేరును కర్ణాటక కాంగ్రెస్ పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. తప్పకుండా ఆయన రాజ్యసభ పదవికి ఎంపిక చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

మారిపోతున్న ఎన(ర్స) లిస్టులు

విజయవాడ, మే 7, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సంక్లిష్ట పరిస్థితి కనిపిస్తోంది. గతంలో ఎన్నడూ లేని ఓ వాతావరణం ఇప్పుడు ప్రధానంగా కనిపిస్తుండడం చర్చకు దారితీస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా టీవీ డిబేట్లతోపాటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండేవారు ఇప్పుడు అదే పార్టీకి వ్యతిరేకంగా మారుతున్నారు. ఆ పార్టీ అగ్రనేతలపై ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. అయితే వారిని దూరం పెట్టడం వల్ల అలా చెబుతున్నారా? లేకుంటే ఆశించిన స్థాయిలో వారికి చెల్లింపులు చేయడం లేదా? అందుకే వారు ఎదురు తిరిగారా? అనేది తెలియడం లేదు. ప్రధానంగా పాషా, కె ఎస్ ప్రసాద్ ఇప్పుడు వరుసగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు వ్యతిరేకంగా ఒకరికొకరు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఇక సాక్షి ఛానల్ లో జరిగే డిబేట్ కు హాజరు కాబోమని తేల్చి చెబుతున్నారు. అయితే ఇంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వీరిని పెంచి పోషించిందన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు ఈ ఇద్దరు ఆ పార్టీ అగ్ర నేతలను వ్యతిరేకిస్తుండడం చూస్తుంటే తెర వెనుక ఏదో జరిగిందన్న అనుమానం వ్యక్తం అవుతోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాతో పాటు డిజిటల్ మీడియాలో పనిచేసే వారికి ఆశించిన స్థాయిలో చెల్లింపులు జరగడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. పార్టీలో ఇటువంటి వాటిని సజ్జల రామకృష్ణారెడ్డి హ్యాండిల్ చేసేవారు. అయితే ఇప్పుడు చెల్లింపులు నిలిపివేయడంతో ఆయన టార్గెట్ అవుతున్నట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. సాక్షి ఛానల్ డిబేట్ లు అంటే ముందుగా పాషా, కె ఎస్ ప్రసాద్ గుర్తుకు వస్తారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా డిబేట్లు ఇచ్చే వీరు అవసరం అనుకుంటే వ్యక్తిగత దాడికి దిగుతారు కూడా. అంతలా ఉంటుంది వీరి జోరు. అయితే క్రమేపి ఇటీవల వారి నోరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలపై పడుతోంది. తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. ప్రధానంగా సాక్షిలో కనిపించే వీరు ఇకనుంచి ఆ ఛానల్ వైపు వెళ్ళమని చెబుతుండడం కూడా విశేషం.మొన్న మధ్యన జగన్మోహన్ రెడ్డి మావిగన్ ప్రతిపాదన తెచ్చిన సంగతి తెలిసిందే. మచిలీపట్నం- విజయవాడ= గుంటూరును కలుపుతూ మావిగన్ అని పేరు పెట్టాలని సూచించారు జగన్మోహన్ రెడ్డి. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్స్ కు గురయ్యారు. ఆ సమయంలో విశ్లేషకుడి రూపంలో కేవస్ ప్రసాద్ జగన్మోహన్ రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అయితే ఆ తర్వాత సాక్షి ఛానల్ డిబేట్లో పాల్గొని భిన్నంగా స్పందించారు. దీంతో అందరూ పేటీఎం డబ్బులు దక్కకపోవడంతోనే కేవస్ ప్రసాద్ అలా మాట్లాడారని.. సోషల్ మీడియా వేదికగా కామెంట్లు పెట్టారు. అదే సమయంలో పాషా సైతం జగన్ మావిగన్ ప్రతిపాదనను గట్టిగానే తిప్పి కొట్టారు. అయితే ఇప్పుడు ఏకంగా ఇద్దరూ ఒకరికొకరు ఇంటర్వ్యూలు ఇస్తూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలపై విరుచుకుపడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి చుట్టూ వలయంగా ఏర్పడి పార్టీని పాతాళంలోకి నెట్టేస్తున్నారంటూ ఆరోపణలు చేస్తున్నారు.ప్రధానంగా సజ్జల రామకృష్ణారెడ్డి తీరుపై ఆ ఇద్దరూ ఇప్పుడు బాహటంగానే ఆరోపణలు చేస్తున్నారు. కోవర్టు అంటూ కొత్త ముద్ర వేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డికి ఎలివేషన్లు ఇచ్చి.. పక్కదారి పట్టించి.. పార్టీని పూర్తిగా భ్రష్టు పట్టించారన్న ఆరోపణలతో రెచ్చిపోతున్నారు. అయితే వీరికి చెల్లింపులు నిలిచిపోయాయని.. అందుకే అలా మాట్లాడుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అయితే సాక్షి ఛానల్ కు వెళ్తుంటే.. తమను పెయిడ్ ఆర్టిస్టుల మాదిరిగా చూస్తున్నారని.. అందుకే అటువైపు వెళ్ళమని చెబుతున్నారు. మొత్తానికి ఇద్దరు ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకులుగా మారిపోవడం చూస్తుంటే మాత్రం ఆ పార్టీలో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది.

ఇక ప్రజల్లోనే లోకేష్

గుంటూరు, మే 7, యువ నాయకుడు లోకేష్ ప్రభావం ఇప్పుడు ఏపీలో కనిపిస్తోంది. జాతీయస్థాయిలో కూడా ఆయన పేరు వినిపిస్తోంది. మొన్ననే ఆయన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కూడా అయ్యారు. పేరుకే టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఉన్నారు. కానీ ఆయనకు మించి అన్నట్టు లోకేష్ వ్యవహారం నడుస్తోంది. ఆయన కనుసన్నల్లోనే పార్టీ ఉంది. పార్టీ ముందుకు సాగుతోంది. ప్రస్తుతం పార్టీపై పూర్తి పట్టు సాధించారు లోకేష్. ప్రభుత్వంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజల్లో మాస్ లీడర్ గా ఎదగాలని గట్టి ప్రయత్నం లో ఉన్నారట నారా లోకేష్. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యువగళం పాదయాత్ర చేపట్టారు. తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. ఇప్పుడు మంత్రిగా ఉండడంతో పాటు పార్టీ బాధ్యతలు తీసుకున్న దృష్ట్యా.. మరింత ప్రభావంతమైన నేతగా మారాలన్న ఆలోచనలో లోకేష్ ఉన్నట్లు తెలుస్తోంది.లోకేష్ పొలిటికల్ ఎంట్రీ సమయంలో ఆయన ఒక సాధారణ వ్యక్తి. చంద్రబాబు తనయుడు మాత్రమే. రాజకీయ వారసుడు అనిపించుకోలేకపోయారు. చాలా ఇబ్బందులు పడ్డారు కూడా. పైగా చంద్రబాబు లోకేష్ ను ఎమ్మెల్సీ చేసి ఆపై మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ప్రత్యక్ష ఎన్నికల ద్వారా కాకుండా పరోక్షంగా ఆయనకు పదోన్నతి కల్పించారు. లోకేష్ కెరీర్ కు అది కూడా ఒక రకమైన ఇబ్బందికరమే. చంద్రబాబు రాజకీయ ప్రత్యర్థులంతా లోకేష్ ను వ్యతిరేకించడం ప్రారంభించారు. ఆయన వ్యక్తిత్వాన్ని కూడా హననం చేశారు. నిత్యం వ్యక్తిగతంగా టార్గెట్ చేశారు. అయితే అన్నింటిని మించి అన్నట్టు రాటు తేలారు నారా లోకేష్. రాజకీయంగా పూర్తిగా పట్టు సాధించారు. వ్యక్తిగతంగా తన శరీర ఆకృతిని మార్చుకున్నారు. పరిపూర్ణమైన నాయకుడిగా ఎదిగారు. అయితే ఇది చాలదు అనేది టిడిపిలో ఉన్న ఒక భావన.రాజకీయాల్లో మాస్ లీడర్ గా ఎదిగితేనే నాలుగు కాలాలపాటు గుర్తిస్తారు. అయితే చంద్రబాబు పాలనా ధక్షుడు. ఆయన మాస్ లీడర్ కాదు. ప్రారంభంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న చంద్రబాబు ఇప్పుడు చివరి దశలో మాత్రం చాలా గౌరవాన్ని దక్కించుకున్నారు. అయితే చంద్రబాబు మాదిరిగా కాకుండా లోకేష్ ఒక మాస్ లీడర్ గా ఎదగాలి అంటే ప్రజలతో మమేకమై పని చేయాల్సి ఉంటుంది. 2029 ఎన్నికలను టార్గెట్ చేసుకొని ఇప్పుడు లోకేష్ ప్రజల మధ్యకు వచ్చేందుకు పక్కాగా ప్రణాళిక రూపొందించుకున్నట్లు తెలుస్తోంది. తరచూ జిల్లాల్లో పర్యటిస్తూ పార్టీని అభివృద్ధి చేయడమే కాదు ప్రజల్లో తన ఇమేజ్ను పెంచుకునే ప్రయత్నంలో ఉన్నారట. త్వరలో రాష్ట్ర వ్యాప్త పర్యటనలకు శ్రీకారం చుడతారట. చూడాలి మరి అందులో ఎంతవరకు సక్సెస్ అవుతారో..

గుంటూరు చుట్టూ ఆరు కారిడార్లు

గుంటూరు, మే 7,గుంటూరు నగర రూపురేఖలను సమూలంగా మార్చేందుకు నగరపాలక సంస్థ భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. రాజధాని ప్రాంతంలో కీలకమైన నగరంగా ఉన్న గుంటూరును మరింత సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు ఆరు ప్రధాన మార్గాలను 'మోడల్ కారిడార్లు'గా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. సుమారు రూ. 210 కోట్ల అంచనా వ్యయంతో 39.3 కిలోమీటర్ల మేర ఈ రహదారులను ఆధునిక హంగులతో తీర్చిదిద్దనున్నారు.అభివృద్ధి చేయనున్న ఆరు కారిడార్లు..చుట్టుగుంట సెంటర్ ? గోరంట్ల రోడ్డు: 8 కి.మీ పొడవునా అమరావతి రోడ్డు వరకు విస్తరణ.మద్రాసు గుంటూరు రోడ్డు: దండిమార్చి విగ్రహం నుండి అంకిరెడ్డిపాలెం వరకు 8 కి.మీ మేర అభివృద్ధి.ఇన్నర్ రింగ్ రోడ్డు: మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు నుండి జాతీయ రహదారి అనుసంధానం వరకు 12 కి.మీ.పొన్నూరు రోడ్డు: బీఆర్ స్టేడియం నుండి బైపాస్ వరకు 4.5 కి.మీ.గుంటూరు ? హనుమాన్ పాలెం రోడ్డు: చాకలి చెరువు నుండి బైపాస్ వరకు 3.8 కి.మీ.గుంటూరు వీఐపీ రోడ్డు: వెస్ట్ పోలీస్ స్టేషన్ నుండి బైపాస్ వరకు 3 కి.మీ మేర ఆధునికీకరణ.ప్రత్యేకంగా వెండింగ్ జోన్లు..ఈ ప్రాజెక్టులో భాగంగా కేవలం రోడ్ల విస్తరణే కాకుండా.. పాదచారుల కోసం ప్రత్యేక నడక మార్గాలు, సైకిల్ ట్రాకులు, కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు స్మార్ట్ బస్ స్టాప్‌లు, ఆధునిక మరుగుదొడ్లు, డివైడర్ల మధ్య పచ్చదనం, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఆధునిక బోలార్డ్సను ఏర్పాటు చేస్తారు. చిరువ్యాపారుల కోసం ప్రత్యేకంగా వెండింగ్ జోన్లను కూడా క్రమబద్ధీకరించనున్నారు. ఈ కారిడార్ల ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా, నగర జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని కమిషనర్ మయూర్ అశోక్ ఆశాభావం వ్యక్తం చేశారు.

రైల్వే జోన్ రాజకీయం...

విశాఖపట్టణం, మే 7, ఎట్టకేలకు విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం గెజిట్ ఇచ్చింది. జూన్ ఫస్ట్ నుంచి విశాఖ కేంద్రంగా యాక్టివిటీ స్టార్ట్ కానుంది. అయితే రైల్వే జోన్ చుట్టూ ఇప్పుడు రాజకీయ రచ్చ నడుస్తోంది. కేకే లైన్ లేకుండా జోన్ ఎందుకు అంటూ పోరాటానికి సై అంటోంది వైసీపీ. ఇటు ప్రజా పోరాటాల వల్లే జోన్ వచ్చిందని వామపక్ష పార్టీలు చెప్పుకుంటుంటే..చంద్రబాబు కృషి వల్లే కేంద్రం జోన్ ఏర్పాటునకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది టీడీపీ నేతలు చెబుతున్నారు. దీంతో ఉత్తరాంధ్ర వేదికగా రైల్వే జోన్ సెంట్రిక్‌గా పొలిటికల్ ఫైట్ ఇంట్రెస్టింగ్‌గా మారింది.ఏపీ ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ జూన్ ఫస్ట్ నుంచి స్టార్ట్ కానుంది. ఇప్పుడున్న గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లతో పాటు విశాఖ డివిజన్‌ను కలిపి కొత్త రైల్వే జోన్ పని చేయనుంది. దక్షిణ కోస్తా జోన్ పేరుతో ఏర్పాటైన ఈ రైల్వే జోన్ కోసం ఉత్తరాంధ్ర ప్రజలు రాజకీయాలకు అతీతంగా సుదీర్ఘ పోరాటం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ప్రత్యేక రైల్వే జోన్ లేకుండానే ఇన్నాళ్లూ ఏపీలో రైల్వే యాక్టివిటీ నడిచింది.ఆంధ్రప్రదేశ్ వార్తలుప్రధాని నరేంద్ర మోదీ 2019 ఎన్నికల ప్రచారంలో విశాఖపట్నం వచ్చినపుడు రైల్వే జోన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని హామీ అమలు కావడానికి ఏడేళ్ల సమయం పట్టింది. విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ప్రకటించిన తర్వాత ప్రధాన కార్యాలయం నిర్మాణానికి అప్పట్లో కేంద్ర ప్రభుత్వం రూ.150 కోట్ల వరకు మంజూరు చేసింది. అయితే అవసరమైన భూముల కేటాయింపులో నాటి వైసీపీ ప్రభుత్వం జాప్యం చేసిందని టీడీపీ ఆరోపిస్తోంది. ఒక విధంగా రైల్వే జోన్ పనులను ముందుకు వెళ్లకుండా వైసీపీ అడ్డుకుందనే వాదన వినిపిస్తోంది.అయితే విశాఖ రైల్వే జోన్ క్రెడిట్ సీఎం చంద్రబాబు, కేంద్ర ప్రభుత్వానిదే అంటూ టీడీపీ నేతలు ప్రచారం చేసుకుంటుండగా..వైసీపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. కొత్తవలస-కిరండూల్ లైన్ లేకుండా విశాఖ రైల్వేజోన్ ప్రకటించి తీవ్ర అన్యాయం చేశారని అంటోంది వైసీపీ. కేకే లైన్ లేకుండా విశాఖ రైల్వే జోన్ ఇచ్చి లాభమేంటి అంటూ ప్రశ్నిస్తోంది. కేకే లైన్‌ను మినహాయించి రైల్వే జోన్ ఇవ్వడమంటే..చనిపోయిన బిడ్డను చేతిలో పెట్టినట్టుగా ఉందని విమర్శిస్తోంది. సీఎం చంద్రబాబు అసమర్థత వల్లే కేకే లైన్, అరకు కోరాపుట్ లేని రైల్వేజోన్ విశాఖకు దక్కిందని మండిపడుతోంది వైసీపీ. ఈ తరహా విశాఖ రైల్వేజోన్ రాష్ట్రానికి భారమే తప్ప మరొకటి కాదంటున్నారు ప్రతిపక్ష నేతలు.కేకే లైన్‌తో కూడిన విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అంటోంది వైసీపీ. కేకే లైన్, అరకు, కోరాపూట్ వంటి టూరిజం ప్రాంతాలు లేకుండా కేంద్రం ప్రకటించిన రైల్వేజోన్ ఏపీకి గుదిబండగా మారుతుందనే వాదన వినిపిస్తున్నారు. 446 కిలోమీటర్ల పొడవున్న ఉన్న కేకే లైన్ ఐరన్ ఓర్, మాంగనీస్, బాక్సైట్ ట్రాన్స్‌పోర్ట్‌కు ప్రధాన మార్గమే కాదు..విశాఖ రైల్వే జోన్‌కు అతిపెద్ద ఆదాయ వనరు అన్న విషయాన్ని మర్చిపోతుయారని ఫైర్ అవుతున్నారు వైసీపీ లీడర్లు. ఇక ప్రజా పోరాటాల ఫలితమే రైల్వే జోన్ అంటున్న వామపక్షాలు..కేకే లైన్ విషయంలో వైసీపీ డిమాండ్‌నే వినిపిస్తున్నాయి.ప్రతిపక్ష వైసీపీ వాదనపై..టీడీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. విశాఖపట్నం రైల్వేజోన్ విషయంలో వైసీపీ క్రెడిట్ చోరీకి పాల్పడుతోందని?రాజకీయ లబ్ధి కోసమే జగన్ అండ్ కో లేనిపోని విమర్శలు చేస్తున్నారని రివర్స్ అటాక్ చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. 2019 నుంచి ఐదేళ్ల పాటు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ప్రత్యేక రైల్వే జోన్‌ను సాధించలేకపోయారో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వల్లే రైల్వేజోన్ వచ్చిందన్న విషయం అందరికీ తెలుసు అంటున్న తెలుగు తమ్ముళ్లు..ప్రజల కల ఫలించిందని చెప్తున్నారు.తెలుగు వార్తలుకేంద్రంలో ఎన్డీయే భాగస్వామిగా ఉంది టీడీపీ. పైగా రాష్ట్రంలో కూటమి సర్కార్ ఉంది. ఈ ఈక్వేషన్స్ నేపథ్యంలోనే రైల్వే జోన్ సాధ్యమైందన్నది కూటమి నేతల వాదన. కేంద్రం అలా రైల్వే జోన్‌పై గెజిట్ రిలీజ్ చేసిందో లేదో..ఇలా పొలిటికల్ ఫైట్ స్టార్ట్ అయింది. విశాఖ కేంద్రం ఉత్తరాంధ్ర లీడర్లు..ఎవరి వాదన వాళ్లు వినిపిస్తున్నారు. ప్రజల చిరకాల కోరిక నెరవేరింది సరే కానీ..రైల్వే జోన్ చుట్టూ కొనసాగుతున్న రాజకీయ యుద్ధం ఎటు దారితీస్తుందో చూడాలి.

యువతుల ఫోటోలతో నకిలీ ప్రొఫైల్స్

గుంటూరు, మే 7, సైబర్ నేరగాళ్ల మాయలో సామాన్యులే కాదు, చదువుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు సైతం పడి లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లలో అందమైన యువతుల ఫోటోలతో నకిలీ ప్రొఫైల్స్ సృష్టించి, పెళ్లి పేరుతో నమ్మించి నిలువునా ముంచేస్తున్న ముఠాలు గుంటూరులో పంజా విసిరాయి. కేవలం నెల రోజుల వ్యవధిలో ఇద్దరు ఐటీ ఉద్యోగులు ఈ కేటుగాళ్ల చేతిలో చిక్కి సుమారు 11 లక్షల రూపాయలు కోల్పోయారు.నేరగాళ్లు ముందుగా మ్యాట్రిమోనీ సైట్లలో పరిచయమై, ఆ తర్వాత వాట్సాప్ కాల్స్ ద్వారా బాధితులతో సన్నిహితంగా మాట్లాడుతున్నారు. తాము కూడా ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నామని, ఆస్తులు ఉన్నాయని నమ్మబలుకుతున్నారు. నమ్మకం కుదిరిన తర్వాత, "మన భవిష్యత్తు కోసం ఈ వెబ్‌సైట్‌లో ఇన్వెస్ట్ చేద్దాం.. మంచి లాభాలు వస్తాయి" అని ఆశ చూపుతున్నారు. వారి మాటలు నమ్మిన బాధితులు వారు పంపిన లింకుల్లో డబ్బులు డిపాజిట్ చేస్తున్నారు.పాతగుంటూరుకు చెందిన ఒక ఇంజనీర్ సుమారు రూ. 7 లక్షలు, అరండల్‌పేటకు చెందిన మరో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రూ. 4 లక్షలు ఈ విధంగా పోగొట్టుకున్నారు. బాధితులు డబ్బులు జమ చేసిన కొద్దిరోజులకే సదరు యువతుల ఫోన్ నంబర్లు స్విచ్ఛాఫ్ అవ్వడంతో మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించారు. ఈ సొమ్ము విదేశీ ఖాతాల్లోకి వెళ్లడం వల్ల రికవరీ చేయడం సవాలుగా మారిందని పోలీసులు చెబుతున్నారు. అపరిచిత వ్యక్తుల పెట్టుబడి సలహాలను నమ్మి మోసపోవద్దని సైబర్ క్రైమ్ విభాగం హెచ్చరిస్తోంది.

ఫైల్స్ షుడ్ నాట్ మూవ్... రిజల్ట్స్ షుడ్ మూవ్..

అమరావతి,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభమయింది. సచివాలయం ఐదో బ్లాకులోని కాన్ఫరెన్స్ హాల్లో జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్సుకు సీఎస్ సాయి ప్రసాద్, జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యార.బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు దక్కించుకున్నందుకు సీఎం చంద్రబాబుకు కలెక్టర్ల కాన్ఫరెన్స్ అభినందనలు తెలిపింది. ముఖ్యమంత్రి మాట్లాడుతూ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లాలని... రిజల్ట్ ఓరియేంటేషనుతో పని చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఆఫీస్ టెల్స్ యూ డేటా... ఫీల్డ్ టెల్స్ యూ ట్రూత్.. దీన్ని గుర్తు పెట్టుకోవాలి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ఈజ్ నాట్ స్లోగన్... గవర్నెన్స్ డిసైడ్స్ ద స్పీడ్ ఆఫ్ గ్రోత్. ఫైల్స్ షుడ్ నాట్ మూవ్... రిజల్ట్స్ షుడ్ మూవ్.. అప్పుడే ఫలితాలు వస్తాయి. సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ అయ్యాయని అన్నారు.

పవన్ తప్పటడుగులు వేశారా...సోషల్ మీడియాలో ప్రశ్నలు

కాకినాడ, మే 7,జనసేన అధినేత పవన్ కల్యాణ్ వేసిన రాజకీయ అడుగు ఆయనను ముఖ్యమంత్రిని కానివ్వకుండా చేశాయి. ఆయనసరైన సమయంలో ఎంట్రీ ఇవ్వకపోవడంతో పాటు, పార్టీ పెట్టిన వెంటనే ఇతర పార్టీలకు మద్దతు ప్రకటించడం కూడా ఆయన ముఖ్యమంత్రి కాకపోవడానికి కారణాలయ్యాయి. 2014లో పార్టీ పెట్టి పోటీ చేయకుండా బీజేపీ, టీడీపీకి బేషరతుగా మద్దతు ఇవ్వడంతోనే ఆయన రాజకీయ ప్రయాణం డిప్యూటీ సీఎం వరకే నిలిచిపోయిందంటున్నారు. పవన్ కల్యాణ్ తమిళనాడు ఎన్నికలను చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. ధైర్యాన్ని ప్రదర్శించలేకపోవడం, రాజకీయ శూన్యత ఉందా? లేదా? అన్నది చూసుకోకుండా పార్టీ పెట్టడం కూడా పవన్ ను సీఎం కుర్చీకి దూరం చేసింది.టీవీకే చీఫ్ విజయ్ పార్టీ పెట్టిన రెండేళ్లకే అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి వచ్చిన తీరుపై ఆంధ్రప్రదేశ్ లోనూ చర్చ జరుగుతుంది. పవన్ కల్యాణ్ విజయ్ లాగే చరిష్మా ఉన్న వ్యక్తి. లక్షలాది మంది అభిమానులు పవన్ సొంతం. ఇక కాపు సామాజికవర్గం మొత్తం ఆయన వెనక ఉంది. అదే ఆయనకు ప్లస్ పాయింట్ అయ్యేది. 2024 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఉంటే ఖచ్చితంగా సీఎం పదవి సులువుగా దక్కేదన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. కానీ పవన్ కల్యాణ్ అది చేయకుండా పొత్తులతో సరిపెట్టుకుని, జగన్ ను ఓడించడమే ధ్యేయంగా పెట్టుకోవడం ఆయన డిప్యూటీ సీఎం వరకే ఆగిపోవాల్సి వచ్చింది.ఏదైనా పార్టీ పెట్టిన తొలి నాళ్లలో ఉన్న క్రేజ్, ఇమేజ్ రాను రాను తగ్గుతుంది. అది పవన్ కైనా, విజయ్ కైనా ఒకటే ఫార్ములా. రాజకీయ పార్టీ పెట్టిన పవన్ కల్యాణ్ తొలుత బీజేపీని తిట్టిపోశారు. తర్వాత అదే పార్టీతో చేతులు కలిపారు. తర్వాత బీఎస్పీ, కమ్యునిస్టులతో కలసి నడిచారు. మళ్లీ టీడీపీ, బీజేపీతో జత కట్టారు. తనకంటూ ఒక సిద్ధాంతం ఉందని ప్రజలను నమ్మించలేకపోయారు. ఏదో వంద శాతం స్ట్రయిక్ రేట్ సాధించామని గొప్పలు చెప్పుకోవడం కాదు... అది జగన్ వైఫల్య పాలన వచ్చిందని తెలుసుకుంటే మంచిది. రాజకీయ పార్టీ పెట్టినప్పుడు, మార్పు కావాలనుకుంటున్నప్పుడు అన్నీ ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఆవేశంతో తీసుకున్న నిర్ణయాలు పవన్ ను అక్కడి వరకే ఆపివేస్తాయి. ఇక అడుగు ముందుకు పడాలంటే పవన్ కు కష్టమే. ఈ సూత్రాన్ని అర్థం చేసుకోని పవన్ కల్యాణ్ పొలిటికల్ గా ఫెయిల్ అయినట్లేనన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా.

తిరుమల తరహాలో కొడంగల్‌లో వెంకటేశ్వర స్వామి ఆలయం

హైదరాబాద్, మే 7, (న్యూస్ పల్స్)వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో పేదల తిరుపతిగా ప్రసిద్ధి చెందిన మహాలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయానికి మహర్దశ పట్టనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ఆలయ పునర్నిర్మాణం కోసం రూ.110 కోట్లు మంజూరు చేశారు. తిరుమల తరహాలో కృష్ణశిలలతో, రాజగోపురాలతో 5.63 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నారు. పుష్కరిణి, కళ్యాణకట్ట, అన్నదాన సత్రం వంటి అత్యాధునిక సదుపాయాలతో 18 నెలల్లో ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం భక్తుల దర్శనం కోసం బాలాలయం అందుబాటులో ఉంచారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 'పేదల తిరుపతి'గా విరాజిల్లుతున్న కొడంగల్ మహాలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయం ఇకపై సరికొత్త ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనుంది. 56 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరడంతో.. దీనిని తిరుమల క్షేత్రాన్ని తలపించేలా పునర్నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.110 కోట్ల భారీ నిధులను మంజూరు చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ప్రతిష్టాత్మక ఆలయ నిర్మాణం కోసం స్థల సమస్య తలెత్తకుండా సమీపంలోని 96 నివాసాలను ఖాళీ చేయించి, వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందజేసింది. దీంతో ఇప్పుడు 5.63 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మాణాలు జరగనున్నాయి. ఏపీలో సిద్ధమవుతున్న కృష్ణశిలలను ఈ నిర్మాణానికి వినియోగిస్తుండటం విశేషం. పనుల పర్యవేక్షణ బాధ్యతను దేవాదాయ ి అప్పగించారు.

పనీర్‌ను ఆహారంలో చేర్చుకుని ఆరగిస్తున్నారా? ఒక్కసారి ఇవి తెలుసుకోండి.. మీకే మంచిది!

పనీర్... భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన స్థానాన్ని సంపాదించుకుంది. ఇది పాలతో తయారయ్యే ఒక అద్భుతమైన ఆహార పదార్థం. . పనీర్ కేవలం రుచికరమైనది మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా ఎన్నో ప్రయోజనాలను కలిగి ఉంది. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ ఇష్టపడతారు. అయితే, ప్రతి ఆహార పదార్థంలాగే, పనీర్ కూడా కొన్ని నష్టాలను కలిగి ఉంది. పనీర్ ప్రోటీన్ యొక్క గొప్ప మూలం. ఇది కండరాల నిర్మాణం, కణాల మరమ్మత్తు మరియు శరీరంలోని అనేక ముఖ్యమైన ప్రక్రియలకు అవసరమైనది. శాఖాహారులకు పనీర్ ఒక వరం లాంటిది. ఎందుకంటే మాంసం తినని వారికి ప్రోటీన్ పొందడానికి ఇది ఉత్తమమైన ఎంపిక. 100 గ్రాముల పనీర్‌లో సుమారు 18 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది రోజువారీ ప్రోటీన్ అవసరాలలో గణనీయమైన భాగాన్ని తీరుస్తుంది. ఎముకలకు బలం: దీనిలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. కాల్షియం ఎముకలను బలంగా ఉంచడానికి, ఎముకల సాంద్రతను పెంచడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా పిల్లలు, మహిళలు మరియు వృద్ధులకు కాల్షియం చాలా అవసరం. పనీర్ తినడం ద్వారా ఎముకలు బలహీనపడకుండా కాపాడుకోవచ్చు. విటమిన్లు , ఖనిజాలు: పనీర్‌లో విటమిన్ బి12, విటమిన్ డి, విటమిన్ ఎ, రిబోఫ్లావిన్ వంటి విటమిన్లు ఉంటాయి. అంతేకాకుండా, ఫాస్పరస్, సెలీనియం , జింక్ వంటి ఖనిజాలు కూడా పనీర్‌లో లభిస్తాయి. ఈ విటమిన్లు , ఖనిజాలు శరీరంలోని వివిధ విధులకు తోడ్పడతాయి. రోగనిరోధక శక్తిని పెంచడానికి, శక్తిని ఉత్పత్తి చేయడానికి , శరీరంలోని అనేక జీవక్రియ ప్రక్రియలకు ఇవి అవసరం. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ ఫ్యాటీ యాసిడ్స్ రక్తపోటును తగ్గించడానికి , రక్తనాళాలలో కొవ్వు పేరుకుపోకుండా నిరోధించడానికి సహాయపడతాయి. తద్వారా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అయితే, పనీర్‌లో సంతృప్త కొవ్వు కూడా ఉంటుంది కాబట్టి, మితంగా తీసుకోవడం మంచిది. శక్తిని అందిస్తుంది: ఇందులో కొవ్వు, ప్రోటీన్ రెండూ ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. వ్యాయామం చేసేవారికి, శారీరక శ్రమ చేసేవారికి పనీర్ చాలా ఉపయోగకరమైన ఆహారం. ఇది ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, తద్వారా అతిగా తినడాన్ని నివారించవచ్చు. ఇది తేలికగా జీర్ణమవుతుంది. ఇది జీర్ణవ్యవస్థపై భారం వేయకుండా ఆహారాన్ని జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: పనీర్ బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఇందులో ప్రోటీన్ అధికంగా ఉండటం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది . తక్కువ కేలరీలు తినడానికి సహాయపడుతుంది. పనీర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధిస్తుంది. డయాబెటిస్ ఉన్నవారికి పనీర్ మంచి ఆహార ఎంపిక. పనీర్‌తో కలిగే నష్టాలు: అధిక సంతృప్త కొవ్వు: పనీర్‌లో సంతృప్త కొవ్వు అధికంగా ఉంటుంది. అధికంగా పనీర్ తినడం వల్ల రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. ఇది గుండె జబ్బులకు దారితీయవచ్చు. ముఖ్యంగా గుండె సమస్యలు ఉన్నవారు , అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు పనీర్‌ను మితంగా తీసుకోవాలి. పనీర్‌లో కేలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి. అధికంగా పనీర్ తినడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలనుకునేవారు పనీర్‌ను తక్కువ మొత్తంలో తీసుకోవాలి. జీర్ణ సమస్యలు: కొంతమందికి ఇది జీర్ణం కావడం కష్టం కావచ్చు. పనీర్ భారీగా ఉండటం వల్ల కడుపులో అసౌకర్యం, ఉబ్బరం లేదా గ్యాస్ వంటి సమస్యలు తలెత్తవచ్చు. జీర్ణ సమస్యలు ఉన్నవారు పనీర్‌ను తక్కువ మొత్తంలో తీసుకోవడం మంచిది. కొన్ని రకాల పనీర్‌లలో సోడియం అధికంగా ఉంటుంది. అధికంగా సోడియం తీసుకోవడం రక్తపోటును పెంచుతుంది. రక్తపోటు సమస్యలు ఉన్నవారు పనీర్‌ను తక్కువ మొత్తంలో తినాలి. మార్కెట్‌లో కల్తీ పనీర్ కూడా లభిస్తుంది. కల్తీ పనీర్‌లో నాణ్యత లేని పదార్థాలు మరియు రసాయనాలు కలపవచ్చు. ఇది ఆరోగ్యానికి హానికరంగా మారవచ్చు. కాబట్టి, నమ్మకమైన దుకాణాల నుండి మాత్రమే పనీర్‌ను కొనడం, పనీర్‌ను కొనే ముందు నాణ్యతను తనిఖీ చేయడం ముఖ్యం.

ఎనర్జీ డ్రింక్స్‌తో కిడ్నీలు దెబ్బతింటాయా? పరిశోధనలు ఏం చెబుతున్నాయి?

నేటి ఉరుకులపరుగుల జీవితంతో తక్షణ శక్తి కోసం చాలా మంది ఎనర్జీ డ్రింక్స్ తాగుతున్నారు. ఇవి అలసటను తరిమికొట్టి, వెంటనే ఉత్తేజాన్ని ఇస్తాయి. ముఖ్యంగా యువతరం వీటిని ఎక్కువగా ఇష్టపడుతున్నారు. జిమ్‌కి వెళ్లేవారు, ఆటలు ఆడేవారు, ఎక్కువసేపు మేల్కొని పనిచేసేవారు వీటిని విరివిగా సేవిస్తున్నారు. అయితే, ఈ పానీయాలు మీ మూత్రపిండాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో మీకు తెలుసా? ఇటీవల జరిపిన కొన్ని పరిశోధనలో ఈ ఎనర్జీ డ్రింక్స్ మూత్రపిండాలను దెబ్బతీస్తున్నాయన్న విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మూత్రపిండాల ప్రాముఖ్యత మన శరీరంలో మూత్రపిండాలు చాలా ముఖ్యమైన పనులు చేస్తాయి. రక్తాన్ని శుభ్రపరచడం, వ్యర్థ పదార్థాలను తొలగించడం, శరీరంలో నీటి సమతుల్యతను కాపాడటం, రక్తపోటును నియంత్రించడం వంటి కీలకమైన విధులు నిర్వర్తిస్తాయి. ఇవి సరిగ్గా పనిచేయకపోతే, మన ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది. ఎనర్జీ డ్రింక్స్‌లో ఏముంటాయి? ఎనర్జీ డ్రింక్స్‌లో ప్రధానంగా కెఫిన్, చక్కెర, కృత్రిమ స్వీటెనర్లు, విటమిన్లు, మూలికా సారం వంటి పదార్థాలు ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని ఇవ్వడానికి, అలసటను తగ్గించడానికి సహాయపడతాయి. కానీ, వీటిలో కొన్ని పదార్థాలు మూత్రపిండాలకు హాని కలిగించే అవకాశం ఉంది. ఎనర్జీ డ్రింక్స్ మూత్రపిండాలను ఎలా దెబ్బతీస్తాయి? డీహైడ్రేషన్ (నిర్జలీకరణం): ఎనర్జీ డ్రింక్స్‌లో కెఫిన్ ఎక్కువగా ఉంటుంది. కెఫిన్ ఒక డైయూరేటిక్ . ఇది మూత్రవిసర్జనను పెంచే పదార్థం. ఇది శరీరం నుండి ఎక్కువ నీటిని బయటకు పంపడానికి కారణమవుతుంది. తగినంత నీరు తాగకుండా ఎనర్జీ డ్రింక్స్ ఎక్కువగా తాగితే, డీహైడ్రేషన్ వస్తుంది. డీహైడ్రేషన్ మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచుతుంది, వాటి పనితీరును దెబ్బతీస్తుంది. రక్తపోటు పెరుగుదల: ఎనర్జీ డ్రింక్స్‌లోని కెఫిన్ రక్తపోటును పెంచుతుంది. అధిక రక్తపోటు మూత్రపిండాల రక్తనాళాలను దెబ్బతీస్తుంది. ఇది దీర్ఘకాలంలో మూత్రపిండాల వ్యాధికి దారితీస్తుంది. చక్కెర స్థాయిలు: చాలా ఎనర్జీ డ్రింక్స్‌లో చక్కెర అధికంగా ఉంటుంది. అధిక చక్కెర స్థాయిలు మధుమేహానికి కారణమవుతాయి. మధుమేహం మూత్రపిండాలను దెబ్బతీసే ప్రధాన కారణాలలో ఒకటి. మూత్రపిండాల్లో రాళ్లు: కొన్ని ఎనర్జీ డ్రింక్స్‌లో ఫాస్ఫారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది మూత్రంలో కాల్షియం స్థాయిలను పెంచుతుంది, దీనివల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం పెరుగుతుంది. అంతే కాకుండా ఈ ఎనర్జీ డ్రింక్స్‌లో ఉండే కొన్ని మూలికా సారం, కృత్రిమ స్వీటెనర్లు కూడా మూత్రపిండాలపై ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. వీటిపై ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయి. పరిశోధన ఏం చెబుతోంది? కొన్ని అధ్యయనాలు ఎనర్జీ డ్రింక్స్ ఎక్కువగా తాగేవారిలో మూత్రపిండాల సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువని సూచిస్తున్నాయి. అధికంగా ఎనర్జీ డ్రింక్స్ తాగడం వల్ల అక్యూట్ కిడ్నీ ఇంజురీ వచ్చే కేసులు కూడా నమోదయ్యాయి. ఇది మూత్రపిండాలు ఒక్కసారిగా పనిచేయడం ఆపేసే పరిస్థితి కూడా ఉంది. అయితే, అన్ని అధ్యయనాలు ఎనర్జీ డ్రింక్స్ నేరుగా మూత్రపిండాలను దెబ్బతీస్తాయని చెప్పడం లేదు. ఇంకా ఎక్కువ పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉంది. ఎవరికి ఎక్కువ ప్రమాదం? ఇప్పటికే మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు ఎనర్జీ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. డీహైడ్రేషన్ సమస్య ఉన్నవారు, రక్తపోటు సమస్యలు ఉన్నవారు కూడా జాగ్రత్తగా ఉండాలి. గర్భిణులు, పాలిచ్చే తల్లులు, పిల్లలు ఎనర్జీ డ్రింక్స్ తాగకపోవడం మంచిది. మరి ఏం చేయాలి? ఎనర్జీ డ్రింక్స్ తాగడం పూర్తిగా మానేయడం ఉత్తమం. ఒకవేళ తాగాలనుకుంటే, చాలా తక్కువ మోతాదులో, అప్పుడప్పుడు మాత్రమే తాగాలి. ఎనర్జీ డ్రింక్స్‌కు బదులుగా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోండి. నీరు, పండ్ల రసాలు, కొబ్బరి నీరు, గ్రీన్ టీ వంటివి తాగవచ్చు. వ్యాయామం చేసే ముందు, తర్వాత నీరు ఎక్కువగా తాగండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి, తగినంత నిద్రపోండి. ఎనర్జీ డ్రింక్స్ తక్షణ శక్తిని ఇస్తాయి కానీ, వాటిలో ఉండే పదార్థాలు మూత్రపిండాలకు హాని కలిగించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎక్కువగా తాగితే, లేదా ఇప్పటికే మూత్రపిండాల సమస్యలు ఉంటే ప్రమాదం ఎక్కువ. కాబట్టి, ఎనర్జీ డ్రింక్స్ విషయంలో జాగ్రత్తగా ఉండటం, వాటికి బదులుగా ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చుకోవడం మంచిది.



నిద్ర లేవగానే ఈ పనులు చేస్తే ఇక మీ ఆరోగ్యం అంతే!

ప్రతి ఒక్కరికి ఉరుకుల పరుగుల జీవితంలో తొలి ప్రాధాన్యత ఆరోగ్యానికి ఇవ్వాలి. అలాంటివారు మీరు నిద్ర లేవగానే చేసే పనుల విషయంలో జాగ్రత్త వహించాలి. నిద్రలేవగానే చేసే కొన్ని పనులు, అలవాట్లు మీ ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడతాయి. అందుకే ఉదయం నిద్ర లేవగానే చెయ్యకూడని పనులను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలి. ఉదయం నిద్ర లేవకుండా ఉంటే జరిగేదిదే చాలామంది ఉదయం నిద్ర లేవరు. చాలా పొద్దుపోయే దాకా బెడ్ దిగరు. అలాంటి వారు అనారోగ్యం బారిన పడటం ఖాయం. ఉదయం నిద్రలేచి సూర్యరశ్మిలో తిరిగిన వారికి వారి శరీరానికి కావాల్సిన విటమిన్ డీ లభిస్తుంది. ఒకవేళ ఉదయం ప్రతీరోజూ నిద్ర లేవకుంటే మంచాన పడే ప్రమాదం ఉంటుంది. స్మార్ట్ ఫోన్ చూడవద్దు నిద్ర లేవగానే మొదటగా మన చేతిలోకి వచ్చేది స్మార్ట్ ఫోన్. నిద్రలేవగానే స్మార్ట్ ఫోన్ చూసేవారు చాలా మంది ఉంటారు. వారు త,అ ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది అన్న విషయాన్ని గమనించకుండా ఫోన్ కు అడిక్ట్ అయ్యి చూస్తూ ఉంటారు. నిద్ర లేవగానే మొదటి పనిగా మొబైల్ చూడటమే పెట్టుకుంటారు. అలాంటి వారి ఆరోగ్యం ప్రమాదంలో పడటం ఖాయం. ఉదయం లేవగానే స్మార్ట్ ఫోన్ చూస్తే కళ్లపై ప్రభావం స్మార్ట్ ఫోన్లను ఎక్కువగా వినియోగించడం వలన కాంతి నేరుగా మన కంటిపై పడి మెదడుకు తీవ్రమైన ఒత్తిడి పడుతుంది. కంటి చూపు మందగించడం, తలనొప్పి రావడం జరుగుతుంది. కనుక ఉదయం లేచిన వెంటనే మొబైల్ ఫోన్స్ చూడొద్దు. 2-3 లీటర్లు 1-2 లీటర్లు 4-5 లీటర్లు సరిపడా తాగితే చాలు బ్రేక్ ఫాస్ట్ చేయకుండా ఉండటం కొంతమంది బ్రేక్ ఫాస్ట్ చేయకుండానే రోజువారి పనుల నిమిత్తం బయటికి వెళ్తూ ఉంటారు. ఆఫీస్ కు వెళ్లేవారు బ్రేక్ఫాస్ట్ చేయకుండా ఎప్పుడో మధ్యాహ్నానికి కూడా సరిగ్గా తినకపోవడం చేత వారి ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది. మరి మార్నింగ్ బ్రేక్ఫాస్ట్ చేయకపోవడం ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది. శారీరక వ్యాయామం నిర్లక్ష్యం ఇక చాలామంది ప్రతీరోజూ శారీరక వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వటం లేదు. శారీరక వ్యాయామం చేయటం ప్రతీ ఒక్కరికి అవసరం. కానీ శారీరక వ్యాయామం చేయకుండా ఉంటే శరీరం బరువు పెరుగుతుంది. ఫలితంగా అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. కనుక ఆరోగ్యంగా, ఫిట్ గా, ఉత్సాహంగా ఉండాలంటే వ్యాయామం చెయ్యాలి.

స్లిమ్ గా, చర్మం మృదువుగా.. పచ్చి అరటితో మీ అందం ఇనుమడించేనుగా!

ప్రకృతి మనకు ఇచ్చిన ఆహారాలలో పచ్చి అరటికాయ కూడా ఒకటి. పచ్చి అరటికాయతో బోలెడన్ని ప్రయోజనాలు ఉంటాయి. పచ్చి అరటికాయలో ఉండే పోషకాలు మనకు బాగా మేలు చేస్తాయి. చిన్నపిల్లలు అరటి పండ్లు అంటే బాగా ఇష్టపడతారు కానీ పచ్చి అరటికాయలలో మెగ్నీషియం, కాల్షియంతో పాటు మన శరీరానికి కావాల్సిన పోషకాలు ఉంటాయి పిల్లలకు అరటికాయలను తినిపించడం వలన లేత వయస్సులోనే ఎముకలు దృఢంగా మారుతాయి. పచ్చి అరటికాయలతో బోలెడు లాభాలు పచ్చి అరటికాయలో గ్లూకోజ్ పరిమాణం తక్కువగా ఉంటుంది ఈ కారణంగా రక్తంలో చక్కెర పెరిగే ప్రమాదం వుండదు. మీరు డయాబెటికి పేషంటు అయితే పచ్చి అరటికాయను తింటే మంచిది. వండిన అరటి వండు కంటే పచ్చి అరటికాయలను తింటే మీ చర్మం పొడి బారకుండా మృదువుగా నిగనిగలాడుతుంది. అంతే కాదు పచ్చి అరటికాయను నిత్యం మన డైట్ లో చేర్చినట్లయితే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చు. చెడు కొవ్వు తగ్గటమే కాదు ఈ ప్రయోజనాలు కూడా ముఖ్యంగా శరీరంలో చెడు కొవ్వును కరిగించే విధంగా పచ్చి అరటికాయ దోహదపడుతుంది.. మల బద్ధకంతో బాధపడేవారికి మంచి ఉపశమనం కలుగుతుంది ఒంట్లో వేడి ఎక్కువగా ఉండే వారికి నోటిలో పొక్కులు రావడం, దంతాల నుండి రక్తం కారడం లాంటివి చూస్తుంటాము .ఈ సమస్యలు ఉన్నవారికి పచ్చి అరటి కాయ మేలు చేస్తుంది పచ్చి అరటికాయను కూరగానూ, పచ్చడి రూపంలోనూ ఏదో ఒకరకంగా ఆహారంలో భాగం చేసుకుంటే మంచిది. కీళ్ళ వాపులకు, అలెర్జీలకు పచ్చి అరటికాయ కొద్దిగా ఏజ్ మీద పడిన వాళ్ళు , మధ్య వయసు ఉన్నవారు కీళ్ల నొప్పుల సమస్యలతో అనేక బాధపడుతున్న వారు రోజు పచ్చి అరటికాయ ఆహారంలో భాగంగా తింటే ఎలాంటి మందులు వాడకపోయినా కీళ్ల నొప్పుల సమస్యలకు చెక్ పెట్టవచ్చు.. డస్ట్ అలర్జీ ఉన్నవారికి, స్మెల్ అలర్జీ ఉన్నవారికి, యూరిన్ కంట్రోల్ చేసుకోలేక ఇబ్బంది పడుతున్న వారికి కూడా పచ్చి అరటికాయ మేలు చేస్తుంది. పచ్చి అరటికాయతో యవ్వనంగా పచ్చి అరటికాయ మన జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. కడుపులో యాసిడిటీ, కడుపునొప్పి, అజీర్తి, పుల్లటి తెన్పులు వంటి సమస్యలకు చెక్ పెడుతుంది. పచ్చి అరటికాయ బరువు తగ్గటానికి బాగా ఉపయోగపడుతుంది. మన చర్మాన్ని యవ్వనంగా ఉంచటానికి కూడా ఉపయోగపడుతుంది.

మెషిన్ కాఫీ తాగితే ఆరోగ్యానికి ముప్పు ఉందా.. పరిశోధకులు ఏం చెబుతున్నాయి?

ఆఫీస్‌లో కాఫీ లేకుండా ఒక్కరోజు ఊహించగలరా? ఉదయం పనిభారం పెరిగినప్పుడు, మధ్యాహ్నం అలసట పెరిగినప్పుడు.. కాఫీ తాగితేనే చైతన్యం వస్తుందని భావించే ఉద్యోగులు కోకొల్లలు. అయితే, మీ డెస్క్ పక్కనే ఉన్న ఆఫీస్ కాఫీ మెషిన్‌లో తయారైన కాఫీ.. ఆరోగ్యానికి హానికరమని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా.. రోజూ ఆఫీస్ కాఫీ తాగే ఉద్యోగుల్లో కొలెస్ట్రాల్ పెరిగే ముప్పు ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. కాఫీలో అనారోగ్యకరమైన పదార్థాలు! స్వీడన్‌లోని ఉప్సాలా విశ్వవిద్యాలయం , చల్మర్స్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ పరిశోధకులు ఈ కొత్త అధ్యయనాన్ని నిర్వహించారు. 'న్యూట్రిషన్, మెటాబాలిజం ఉ కార్డియోవాస్క్యులర్ డిసీసెస్' అనే అంతర్జాతీయ జర్నల్‌లో ఈ పరిశోధన ఫలితాలు ప్రచురితమయ్యాయి. పరిశోధనలో భాగంగా, 14 రకాల ఆఫీస్ కాఫీ మెషిన్స్‌లో తయారైన కాఫీ నమూనాలను పరీక్షించారు. ఆశ్చర్యకరంగా.. మెషిన్ రకాన్ని బట్టి కాఫీలోని కొలెస్ట్రాల్ పెంచే పదార్థాల స్థాయిలో భారీ వ్యత్యాసం కనిపించింది. ఒకే మెషిన్‌లో కూడా ఒక్కోసారి విభిన్న స్థాయిలో ఉన్నాయని తేల్చారు. కొలెస్ట్రాల్ పెంచే ప్రధాన కారణం ఏమిటి? కాఫీలో సహజంగా ఉండే 'కఫెస్టోల్' కాహ్వియోల్' అనే రెండు పదార్థాలే కొలెస్ట్రాల్ పెంచే ప్రధాన కారణమని శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఇవి రక్తంలో ఒఆఒ స్థాయిని పెంచే ప్రమాదం ఉంది. బాగా మరిగించిన కాఫీలో ఈ పదార్థాలు అధికంగా ఉండటంతో, నార్డిక్ దేశాల్లో బోయిల్ కాఫీ తక్కువగా తాగాలని ఇప్పటికే డైట్ మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. ఎలాంటి కాఫీ మంచిది? సాధారణంగా డ్రిప్-ఫిల్టర్ కాఫీ మెషిన్స్ ఉపయోగించినప్పుడు, కాఫీలోని ఈ హానికర పదార్థాలు తక్కువగా ఉంటాయి. ఎందుకంటే, పేపర్ ఫిల్టర్ వాటిని బాగా తొలగిస్తుంది. కానీ, బహుళ కంపెనీల ఆఫీస్‌ల్లో వాడే కొంతమంది కాఫీ మెషిన్స్ మాత్రం ఈ ఫిల్టరేషన్ పూర్తిగా చేయలేకపోతున్నాయని ఈ పరిశోధనలు హెచ్చరిస్తోంది. తప్పించుకోవడానికి మార్గం? "అధికంగా కాఫీ తాగే ఉద్యోగులు, ముఖ్యంగా రోజుకు 3-4 కప్పులు తాగేవారు కొలెస్ట్రాల్ పెరిగే ముప్పును అంచనా వేయాల్సిన అవసరం ఉంది. ఆఫీస్‌లో పేపర్-ఫిల్టర్ ఉన్న కాఫీ మెషిన్ వాడితే.. ఈ సమస్య నుంచి దూరంగా ఉండొచ్చు" అని పరిశోధకులు సూచిస్తున్నారు. వైద్యులు ఏం చెబుతున్నారంటే? కావాలంటే కాఫీ తాగండి.. కానీ జాగ్రత్త! ఎంతోమంది ఉద్యోగుల ఉదయం మొదలయ్యేది కాఫీతోనే! కానీ అదే కాఫీ కొలెస్ట్రాల్ పెంచే ప్రమాదం ఉందన్న నిజాన్ని నిర్లక్ష్యం చేయకూడదు.

స్పోర్ట్స్ న్యూస్

నన్ను పట్టుకోగలిగితే పట్టుకోండి.. పంజాబ్ కింగ్స్‌పై ఇషాన్ కిషన్ సెటైర్..

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆటగాడు ఇషాన్ కిషన్ మరోసారి తన ఆటతో పాటు సోషల్ మీడియా పోస్ట్‌తో కూడా వార్తల్లో నిలిచాడు. బుధవారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టుపై సన్‌రైజర్స్ హైదరాబాద్ 33 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానానికి దూసుకెళ్లిందిబుధవారం నాటి మ్యాచ్‌లో పంజాబ్ ఆటగాళ్లు చాలా క్యాచ్‌లు జారవిడిచారు. పంజాబ్ ఓటమికి అదే ముఖ్య కారణమని ఆ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా అభిప్రాయపడ్డాడు. పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌కు సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఇషాన్ కిషన్.. 'పట్టుకోగలిగితే నన్ను పట్టుకోండి' అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. కచ్చితంగా పంజాబ్ జట్టును ఉడికించడానికే ఇషాన్ కిషన్ ఈ పోస్ట్ పెట్టాడని చాలా మంది అభిప్రాయపడుతున్నారు హైదరాబాద్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఫీల్డర్లు వరుసగా కీలక క్యాచ్‌లను వదిలేశారు ఇషాన్ కిషన్ 9 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఒకసారి, 18 పరుగుల వద్ద మరోసారి అతడి క్యాచ్‌లను జారవిడిచారు.

అదేవిధంగా ఒక స్టంపింగ్ అవకాశాన్ని కూడా మిస్ చేశారు. ఈ అవకాశాలను పూర్తిగా వినియోగించుకున్న ఇషాన్ కిషన్ 32 బంతుల్లో 55 పరుగులు చేసి జట్టుకు భారీ స్కోరు అందించాడు. అనంతరం ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టాడు.

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ షెడ్యూల్‌ను ప్రకటించిన ఆస్ట్రేలియా

భారత్-ఆస్ట్రేలియా మధ్య జరిగే ప్రతిష్ఠాత్మక బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ-2027కు సంబంధించిన షెడ్యూల్‌ను క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. ఐదు మ్యాచ్‌ల ఈ టెస్ట్ సిరీస్ కోసం ఆస్ట్రేలియా భారత్‌లో పర్యటించనుంది. వచ్చే ఏడాది జనవరి 21న తొలి టెస్ట్ నాగ్‌పూర్ వేదికగా జరుగనుంది.అనంతరం రెండో టెస్టు జనవరి 29 నుంచి ఫిబ్రవరి 2 వరకు చెన్నై వేదికగా జరగనుంది. ఫిబ్రవరి 11 నుండి 15 వరకు గువహాటి వేదికగా మూడో టెస్ట్.. ఫిబ్రవరి 19 నుంచి రాంచీ వేదికగా నాలుగో టెస్ట్ జరగనుంది. ఇక ఐదో టెస్ట్ ఫిబ్రవరి 27 నుంచి అహ్మదాబాద్ వేదికగా జరుగుతుంది. కాగా, బోర్డర్? గవాస్కర్ ట్రోఫీ 2027 తేదీల ప్రకటనతో పాటు భారత పర్యటనలోని మరిన్ని సిరీస్‌ల వివరాలను కూడా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ప్రకటించింది. బీజీటీ 2027కు ముందు ఆస్ట్రేలియా-ఏ జట్టు భారత-ఏ జట్టుతో మల్టీ ఫార్మాట్ సిరీస్ ఆడనుంది.

ఆస్ట్రేలియా-ఏతో సిరీస్

సెప్టెంబర్ 22- ఫస్ట్ ఫోర్ డే మ్యాచ్ (పుదుచ్చేరి)

సెప్టెంబర్ 29- సెకండ్ ఫోర్ డే మ్యాచ్ (పుదుచ్చేరి)

అక్టోబర్ 6- తొలి వన్డే (పుదుచ్చేరి)

అక్టోబర్ 9- రెండో వన్డే (పుదుచ్చేరి)

అక్టోబర్ 11- మూడో వన్డే (పుదుచ్చేరి)

అండర్-19 జట్టు సిరీస్

భారత అండర్-19 జట్టు స్వదేశంలో ఆస్ట్రేలియా జట్టుతో మూడు వన్డేలు, రెండు మల్టీ డే(నాలుగు రోజులు) మ్యాచ్‌లు ఆడనుంది.

సెప్టెంబర్ 18- తొలి వన్డే (రాజ్‌కోట్)

సెప్టెంబర్ 21- రెండో వన్డే (రాజ్‌కోట్)

సెప్టెంబర్ 23- మూడో వన్డే (రాజ్‌కోట్)

సెప్టెంబర్ 27- ఫస్ట్ ఫోర్ డే మ్యాచ్ (రాజ్‌కోట్)

అక్టోబర్ 5- సెకండ్ ఫోర్ డే మ్యాచ్ (అహ్మదాబాద్)

ఐపీఎల్ ఫ్రాంచైజీలకు గుడ్‌న్యూస్.. పాకిస్థాన్ పర్యటనకు ఆసీస్ స్టార్లు డుమ్మా..!

పొట్టి క్రికెట్ లీగ్‌లో పాపులరైన ఐపీఎల్‌కు ఎంతటి క్రేజ్ ఉందో తెలిసిందే. ఈ మెగా టోర్నీలో ఆడేందుకు సొంత జట్టుకు సైతం దూరమయ్యే ఆటగాళ్లున్నారు. పలు దేశాల బోర్డులు కూడా తమ క్రికెటర్లను ఐపీఎల్ ఆడేందుకు అనుమతిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా క్రికెట్ సైతం తమ ప్లేయర్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 'పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లో ఆడకున్నా పర్లేదు.. ఐపీఎల్ బాధ్యతలను పూర్తి చేయండి' ఆసీస్ బోర్డు స్పష్టం చేసింది.పాకిస్థాన్‌తో వన్డే సిరీస్‌కు స్క్వాడ్‌ను గురువారం ప్రకటించింది ఆస్ట్రేలియా. మే 30వ తేదీ నుంచి ఆతిథ్య జట్టుతో ఆసీస్ మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. షెడ్యూల్ ప్రకారం మే 22న కంగారూ టీమ్ ఇస్లామాద్‌లో వాలిపోవాలి. అయితే.. ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ మే 31 వరకూ జరుగనుంది. దాంతో, ఐపీఎల్ విధుల్లో ఉన్నప్రధాన ఆటగాళ్లను పాక్ పర్యటనకు వెళ్లకున్నా పర్లేదని ఆసీస్ బోర్డు చెప్పింది.దాంతో, వన్డే సారథి ప్యాట్ కమిన్స్ సహా దాదాపు పన్నెండు మందికిపైగా ఆస్ట్రేలియా క్రికెటర్లు భారత్‌లోనే ఉండిపోనున్నారని క్రిక్‌బజ్ కథనం పేర్కొంది. ద్వైపాక్షిక సిరీస్‌లు ఉన్న ప్రతిసారి తమ ఆటగాళ్లను వెనక్కి పిలిచే ఆసీస్ బోర్డు ఈసారి ఐపీఎల్ పూర్తయ్యాకే రండి అని చెప్పడం విశేషం. లీగ్ దశ మే 24న ముగియనుంది. అప్పటికే ప్లే ఆఫ్స్ ఆడే నాలుగుజట్లేవో తేలుతుంది. దాంతో. ఈ నాకౌట్ మ్యాచ్‌లకు, ఆపై ఫైనల్ చేరిన జట్లలోని ఆసీస్ ఆటగాళ్లు టోర్నీ ముగిసేంత వరకూ భారత్‌లోనే ఉండేందుకు ఆ దేశ బోర్డు ఆమోదం తెలిపింది.ఐపీఎల్ ఆడడం కోసం పాక్ పర్యటనకు డుమ్మా కొట్టేవారిలో వన్డే సారథి ప్యాట్ కమిన్స్, టీ20 కెప్టెన్ మిచెల్ మార్ష్, ప్రధాన పేసర్లు హేజిల్‌వుడ్, బార్ట్‌లెట్, మిచెల్ స్టార్క్ ఉన్నారు. ఓపెనర్ ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్(వికెట్ కీపర్), ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్, యువకెరటం కూపర్ కొన్నొల్లీ, స్టోయినిస్ వంటి స్టార్లు ఉన్నారు.19వ సీజన్‌లో కమిన్స్ సన్‌రైజర్స్ కెప్టెన్ కాగా.. హెడ్ ఓపెనర్. కొన్నొల్లీ, స్టోయినిస్, బార్ట్‌లెట్.. ఈ ముగ్గురు పంజాబ్ కింగ్స్‌కు ఆడుతున్నారు.

ఆరోజు క్యాబ్‌లో వెళ్లాల్సింది.. కానీ, తెలివి తక్కువ నిర్ణయం తీసుకున్నా..!

తాగిన మత్తులో కారు నడిపినందుకు చాలా బాధ పడుతున్నాని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ అన్నాడు. ఈస్టర్ ఆదివారం రోజున మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి సిడ్నీలో పోలీసులకు దొరికిన డేవిడ్ భాయ్.. కోర్టులో హాజరైన అనంతరం పశ్చాత్తాపం చెందుతున్నట్టు తెలిపాడు. మద్యం సేవించిన అనంతరం కారు తీయకుండా ఉబెర్‌లో వెళ్లాల్సింది అని వార్నర్ తన న్యాయవాది ద్వారా మీడియాకు తెలియజేశాడు.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో అరెస్టైన వార్నర్ గురువారం కోర్టుకు హాజరయ్యాడు. ఈ సందర్భంగా వార్నర్ న్యాయవాది బాబీ హిల్ మీడియాతో మాట్లాడుతూ.. వార్నర్ తన తప్పును అంగీకరించాడని, వచ్చే వాయిదాలో క్షమాపణకు దరఖాస్తు చేసుకుంటాడని వెల్లడించాడు.'తాను ఏం తప్పు చేశాడో వార్నర్‌కు తెలుసు. తాను నిర్లక్ష్యగా ప్రవర్తించానని, తాగిన తర్వాత కారు తీయకుండా ఉబెర్ క్యాబ్‌లో వెళ్లాల్సింది అని అతడు బాధ పడుతున్నాడు. ఆరోజు ఈస్టర్.. ఆదివారం కావడంతో స్నేహితుడి ఇంట్లో మూడు గ్లాసుల వైన్ తాగినట్టు వార్నర్ చెప్పాడు. దేవుడు తిరిగొచ్చిన ఆ రోజు గ్లాసెడు వైన్ తాగడం తప్పేమీ కాదు. కానీ, తాగిన మత్తులో కారు నడపడం పెద్ద తప్పు. అలాకాకుండా తాను ప్లాన్ బీని ఎంచుకుంటే బాగుండేది అని వార్నర్ వాపోతున్నాడు.. అయితే.. పోలీసులు చెక్ చేయడానికి 11 నిమిషాల ముందే అతడు వైన్ తాగాడు. అయితే.. రెండో టెస్టుకు 52 నిమిషాలు ఆలస్యమైంది' అని అతడి న్యాయవాది చెప్పాడు.అసలేం జరిగిందంటే.. సిడ్నీలోని మరౌబ్రాలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించారు. ట్రాఫిక్ పోలీసులను గమనించిన వార్నర్ టెస్టు తప్పించుకోవడం కోసం కొంత దూరంలో తన కారును పార్క్ చేశాడు. వార్నర్ కారు ఆపడం చూసిన పోలీసులు అతడి దగ్గరికే వెళ్లి డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్ట్ చేశారు. ఇంకేముంది శ్వాస పరీక్షలో మనోడు గట్టిగానే ఆల్కహాల్ తీసుకున్నట్టు తేలింది. చట్టప్రకారం ఉండాల్సిన దానికంటే రెండింతలు (0.104) ఎక్కువ ఆల్కహాల్ శాతం ఉందని, అందుకే వార్నర్‌ను అరెస్ట్ చేశామని న్యూ సౌత్ వేల్స్ పోలీసులు తమ నివేదికలో వెల్లడించారు. రెండేళ్ల క్రితం అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన వార్నర్? ప్రస్తుతం ఫ్రాంచైజీ క్రికెట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు.

పాకిస్థాన్‌తో వన్డేలు ఉన్నా.. ఐపీఎల్‌లోనే ఆడనున్న ఆస్ట్రేలియా క్రికెటర్లు

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకున్నది. ప్యాట్ కమ్మిన్స్‌తో పాటు మరికొంత మంది ఆ దేశ క్రికెటర్లు ఐపీఎల్‌లో పూర్తి స్థాయిలో ఆడేందుకు అనుమతి ఇచ్చింది. పాకిస్థాన్‌తో మే 30వ తేదీ నుంచి ఆస్ట్రేలియా వన్డే సిరీస్ ఆడాల్సి ఉన్నది. కానీ కొందరు ఆసీస్ క్రికెటర్లు ప్రస్తుతం ఐపీఎల్‌లో ఆడుతున్నారు. ఈ నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా గురువారం ఓ ప్రకటన చేసింది. ప్యాట్ కమ్మిన్స్, ట్రావిస్ హెడ్ తో పాటు మరికొంత మంది క్రికెటర్లు ఐపీఎల్‌లోనే కొనసాగనున్నట్లు చెప్పింది. ఐపీఎల్‌లో లీగ్ దశ మే 24వ తేదీన ముగుస్తుంది. టోర్నీ ఫైనల్ మ్యాచ్‌ను మే 31వ తేదీన నిర్వహించనున్నారు. అయితే మే 23వ తేదీన ఆస్ట్రేలియా క్రికెటర్లు పాకిస్థాన్‌కు వెళ్లాల్సి ఉంటుంది.కానీ కొందరు ఆటగాళ్లకు మినహాయింపు ఇచ్చినట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్రస్తుతం ఐపీఎల్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నది. ఇక ఆ జట్టులో ఉన్న ప్యాట్ కమ్మిన్స్, ట్రావిస్ హెడ్ .. టోర్నీ ముగిసే వరకు ఆ జట్టుతో ఉండనున్నట్లు తెలిసింది. జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్, మిచెల్ మార్ష్, జోష్ ఇంగ్లిస్, జ్గావియర్ బార్ట్‌లెట్, మార్కస్ స్టోయినిస్, కూపర్ కొన్నలీ, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్, కెమరూన్ గ్రీన్ కూడా ఐపీఎల్‌లో ఆడుతున్నారు. ఒకవేళ డీసీ, కేకేఆర్ జట్లు నాకౌట్ దశలోకి వెళ్లకుంటే, అప్పుడు గ్రీన్, స్టార్క్ .. ఐపీఎల్‌ను వీడే అవకాశాలు ఉంటాయి. ప్లేఆఫ్స్‌కు లక్నో ప్రవేశించే అవకాశం లేదు. దీంతో ఆ జట్టులో ఉన్న మార్ష్, ఇంగ్లిస్ ప్లేయర్లు పాకిస్తాన్ టూర్‌కు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. ఆర్సీబీ, పంజాబ్ జట్లలో ఆడుతున్న ఆసీస్ ప్లేయర్లు ప్లే ఆఫ్స్ వరకు వేచి ఉండాల్సి వస్తుంది.

తీవ్రమైన డిప్రెషన్‌లో టీమిండియా మాజీ క్రికెటర్

టీమిండియా మాజీ క్రికెటర్, ఫాస్ట్ బౌలర్ సలీల్ అంకోలా తీవ్రమైన డిప్రెషన్‌తో బాధపడుతున్నాడు. పూణే సమీపంలోని ఒక పునరావాస కేంద్రంలో చికిత్స తీసుకుంటున్నట్లు అతడి భార్య రియా అంకోలా తెలిపింది. తన తల్లి మరణించినప్పటి నుంచి సలీల్ చాలా కలత చెందాడని, ఆమె లేని లోటును జీర్ణించుకోలేక ఇబ్బంది పడుతున్నాడని రియా అంకోలా వెల్లడించింది. 2024 అక్టోబర్‌లో సలీల్ తల్లి మాలా అశోక్ అంకోలా(77) అనుమానాస్పద స్థితిలో కన్నుమూశారు. పుణెలోని తన ఫ్లాట్‌లో గొంతు కోసి ఉన్న స్థితిలో శవమై కనిపించారు.ఓ జాతీయ మీడియాతో సలీల్ భార్య రియా మాట్లాడుతూ.. ' సలీల్ డిప్రెషన్‌తో బాధపడుతున్నాడు. అందుకే రెండు వారాల క్రితం పూణే సమీపంలోని ఒక మానసిక ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో చేరాడు. అక్టోబర్ 2024లో తన తల్లిని కోల్పోయినప్పటి నుంచి సలీల్ మానసింగా చాలా కుంగిపోయాడు.

ఆమె మరణాన్ని జీర్ణించుకోలేకపోయాడు. అందుకే, ఇటీవల అతను తరచుగా అనారోగ్యానికి గురవుతుండటంతో ప్రశాంతమైన వాతావరణంలో చికిత్స తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు' అని రియా తెలిపింది.రెండు దశాబ్దాల క్రితం కూడా సలీల్ మద్యపాన వ్యసనం కారణంగా పునరావాసం కేంద్రానికి వెళ్లాడు. సలీల్ అంకోలా అంతర్జాతీయ క్రికెట్‌లో 1989- 1997 మధ్య భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఒక టెస్టు, 20 వన్డేలు ఆడాడు. 1989 నవంబర్‌లో పాకిస్థాన్‌పై సచిన్ టెండూల్కర్‌తో కలిసి అంతర్జాతీయ అరంగేట్రం చేశారు . ఆ మ్యాచ్‌లో ఆయన రెండు వికెట్లు పడగొట్టారు.

మీసాలు, కిరీటంతో భాగ్యశ్రీ.. ఏంటమ్మా ఈ న్యూ లుక్కు

అక్కినేని వారసుడు అఖిల్ అక్కినేని హీరోగా, దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న తాజా చిత్రం లెనిన్ ప్రస్తుతం టాలీవుడ్ లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. ముఖ్యంగా ఆ సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్న భాగ్యశ్రీ బోర్సే కొత్త లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ.. సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. ఇప్పుడు ఆ పోస్టర్ హాట్ టాపిక్ గా కూడా మారింది. రాయలసీమ నేపథ్యంలో రూపొందుతున్న లెనిన్ చిత్రం లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. సితార ఎంటర్టైన్మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఆ సినిమా జూన్ 26న విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన వారేవా వారేవా పాట, అలాగే ఫస్ట్ లుక్ పోస్టర్ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. అఖిల్– భాగ్యశ్రీ కెమిస్ట్రీపై అభిమానులు పాజిటివ్ గా స్పందించారు. ఇలాంటి సమయంలో భాగ్యశ్రీ బర్త్ డే సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ ఆసక్తి డబుల్ చేసింది. ఫస్ట్ లుక్ లో సాధారణంగా లంగాఓణీలో గ్రామీణ యువతిగా కనిపించిన ఆమె, ఇప్పుడు పూర్తిగా భిన్నమైన గెటప్ లో దర్శనమిచ్చారు. కిరీటం ధరించి, మీసాలతో యోధురాలిగా కనిపించిన ఆ లుక్ సినిమా స్టోరీ లైన్ పై కొత్త సందేహాలు రేకెత్తిస్తోంది. భారతి అనే పాత్రలో నటిస్తున్న భాగ్యశ్రీ.. బర్త్ డే పోస్టర్ లో మైథలాజికల్, రాజుల కల్చర్ చెందిన శైలిని రిఫ్లెక్ట్ చేసేలా కనిపించింది. ఒకవైపు ప్రేమకథలో భాగమైన హీరోయిన్ గా కనిపిస్తూ, మరోవైపు ఇలాంటి యోధురాలి గెటప్ లో ఇప్పుడు కనపడడం కథలో టైమ్ ట్రావెల్ లేదా ఫ్లాష్ బ్యాక్ అంశాలు ఉన్నాయా అనే అనుమానాలను కలిగిస్తోంది. లేదా ఇది జస్ట్ రోల్ డెప్త్ కు ఒక సంబల్ గా ఉంటుందా అన్న చర్చ కూడా జరుగుతోంది. భాగ్యశ్రీ బోర్సే లుక్ ఒక స్ట్రాటజిక్ మూవ్ గా కనిపిస్తోంది. సాధారణ లవ్ స్టోరీ అనుకున్న ప్రేక్షకులకు కొత్త యాంగిల్ చూపించడం ద్వారా సినిమాపై క్యూరియాసిటీ పెంచడమే మేకర్స్ టార్గెట్ గా తెలుస్తోంది. ముఖ్యంగా అఖిల్ గత చిత్రాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడం

నేపథ్యంలో లెనిన్ హిట్ కావడం ఆయనకు చాలా కీలకం. ఇక భాగ్యశ్రీ బోర్సే విషయానికి వస్తే, ఆమెకు కూడా లెనిన్ సినిమా ఒక టర్నింగ్ పాయింట్ గా మారే అవకాశం ఉంది. రవితేజతో చేసిన మిస్టర్ బచ్చన్ ద్వారా టాలీవుడ్ లో అడుగుపెట్టిన ఆమెకు తొలి చిత్రం నిరాశ కలిగించింది. తర్వాత చేసిన పాన్ ఇండియా ప్రాజెక్టులు కూడా బాక్సాఫీస్ వద్ద సక్సెస్ కాలేకపోయాయి. దీంతో లెనిన్ ఆమెకు కీలక పరీక్షగా మారింది. అయితే భాగ్యశ్రీ ప్రతి సినిమాలో కొత్తగా కనిపించే ప్రయత్నం చేస్తుండటం ఆమెకు ప్లస్ పాయింట్ గా చెప్పుకోవచ్చు. ఇప్పటి వరకు చేసిన సినిమాల్లో భాగ్యశ్రీ నటించినవన్నీ డిఫరెంట్ రోల్సే. ఇప్పుడు లెనిన్ లో ఆమె పోషిస్తున్న భారతి పాత్ర కూడా అలాంటి వైవిధ్యాన్ని చూపిస్తోందని తాజా పోస్టర్ ద్వారా అర్థమవుతోంది. మొత్తానికి లెనిన్ సినిమా ఒక నార్మల్ రూరల్ లవ్ స్టోరీ కంటే ఎక్కువగా ఏదో స్పెషల్ ఎలిమెంట్ కలిగి ఉందని తెలుస్తోంది. మరి డిఫరెంట్ లుక్ వెనుక ఉన్న కథ ఏమిటి? సినిమా స్టోరీకి ఎలా కీలకమవుతుంది? అన్నది తెలుసుకోవాలంటే జూన్ 26 వరకు వేచి చూడాల్సిందే.

నల్ల చీరలో పాయల్ హ్వాయలు

సినీ పరిశ్రమలో ఎప్పుడూ లైమ్ లైట్ లో ఎలా ఉండాలో..ప్రేక్షకుల దృష్టిని ఎలా ఆకర్షించాలో పాయల్ రాజ్‌పుత్‌కు తెలిసినంతగా మరెవరికీ తెలియదేమో!. సోషల్ మీడియాలో నిరంతరం యాక్టివ్‌గా ఉండే ఈ భామ తాజాగా పోస్ట్ చేసిన ఫోటోలు ఇంటర్నెట్‌ను ఊపేస్తున్నాయి. బ్లాక్ అండ్ గోల్డ్ లైనింగ్ శారీలో పాయల్ మెరిసిపోతున్న తీరు నెటిజన్లను మంత్రముగ్ధులను చేస్తోంది. అందమైన ఎక్స్‌ప్రెషన్స్‌తో ఈ యంగ్ బ్యూటీ ప్రదర్శించిన హ్వాయలు కుర్రకారును విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. ఎంపిక చేసిన బ్లాక్ శారీపై గోల్డ్ షైన్ పాయల్ లుక్ ని ఎలివేట్ చేసిందనే ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ డిజైనర్ శారీలో పంజాబీ సోయగం లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. పాయల్ కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా.. తన మనసులోని భావాలను కూడా అంతే నిజాయితీగా ఓపెనవుతుంది. ఇటీవల ఒక సినిమా ప్రమోషన్స్ సందర్భంగా తెలుగు మీడియా తన దివంగత తండ్రి గురించి అడిగిన ప్రశ్నకు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆ సమయంలో కన్నీటి పర్యంతమై అక్కడి నుండి నిష్క్రమించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. పాయల్ ఎంత సెన్సిటివ్.. ఉద్వేగభరితమైన వ్యక్తి అనేదానికి ఈ ఘటన ఒక ఉదాహరణగా నిలిచింది. అయితే తన వృత్తిగత కట్టుబాట్లకు ప్రాధాన్యతనిస్తూ పాయల్ తన కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తోంది. టాలీవుడ్‌లో ఎలాంటి గాడ్ ఫాదర్ లేకుండానే పాయల్ తన స్వయంకృషితో అవకాశాలను అందుకుంటోంది. అవకాశాలు ఉన్నా లేకపోయినా ఎప్పుడూ ఆశావహ దృక్పథంతో తనను తాను ఒక ఉత్తమ నటిగా మలుచుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కెరీర్ విషయంలో ఎంతో ప్రయోగాత్మక ఆలోచనలతో ముందుకు సాగే పాయల్.... గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను కూడా ఎంచుకుంటూ తనదైన ముద్ర వేస్తోంది. ప్రస్తుతం పాయల్ ధరించిన చీర కట్టుపై ఇంటర్నెట్‌లో జోరుగా చర్చ సాగుతోంది. ఇక పాయల్ రాజ్‌పుత్ నటిస్తున్న తదుపరి చిత్రాల విషయానికి వస్తే.. ఈ బ్యూటీ ప్రస్తుతం 'గోల్‌మాల్' ..'కిరాతక' వంటి ఆసక్తికరమైన ప్రాజెక్టులలో భాగమైంది. 'గోల్‌మాల్' చిత్రం ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఇది ఒక పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే 'కిరాతక' సినిమా కూడా తన కెరీర్‌లో ఒక విభిన్నమైన చిత్రంగా నిలుస్తుందని సమాచారం. ఈ రెండు సినిమాలు 2026 ద్వితీయార్థంలో లేదా ఏడాది చివరలో విడుదలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి పాయల్ రాజ్‌పుత్ తన జీవితంలోని కీలకమైన వ్యక్తిగత, వృత్తిగత వ్యవహారాలను బ్యాలెన్స్ చేస్తూ నటిగా నిరూపించుకునే దిశగా దూసుకుపోతోంది. ఓ పక్క తన తండ్రి జ్ఞాపకాలతో కూడిన ఉద్వేగం..మరోవైపు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేసే ఫోటో షూట్‌లతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తోంది. విభిన్నమైన కథాంశాలతో రూపొందుతున్న తన తదుపరి సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటాయో చూడాలి.

నార్త్ లో 'పెద్ది'.. భయపడాల్సిన అవసరమే లేదా?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ పెద్ది జూన్ 4వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కు సిద్ధమవుతోంది. విడుదలకు ముందే ఆ సినిమా అన్ని విషయాల్లో కూడా హాట్ టాపిక్ గా మారుతోంది. థియేట్రికల్ బిజినెస్ రికార్డు స్థాయిలో జరిగిందని కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో పెద్దిపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఉప్పెనతో ఇండస్ట్రీలో సెన్సేషన్ క్రియేట్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు సాన పెద్ది చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే పవర్ ఫుల్ ఎమోషనల్ కథతో పెద్ది ప్రేక్షకుల ముందుకు రానుందని సమాచారం. ముఖ్యంగా చరణ్ ను పూర్తిగా భిన్నమైన పాత్రలో చూపించబోతున్నారని టాక్ వినిపిస్తోంది. మాస్, ఎమోషన్, డ్రామా కలిపిన ప్యాకేజ్ గా సినిమా ఉండబోతుందనే అంచనాలు ఉన్నాయి. ఇక సినిమాలో జాన్వీ కపూర్ పాత్ర కూడా ప్రత్యేకంగా ఉండబోతుందని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. ఆమెకు ఇది మరో స్ట్రెయిట్ తెలుగు చిత్రం కావడంతో నార్త్ ఆడియన్స్ లో కూడా ఆసక్తి పెరిగింది. దీంతో సినిమా సౌత్ తో పాటు నార్త్ మార్కెట్ లో కూడా మంచి వసూళ్లు సాధించే అవకాశాలు ఉన్నాయని అంతా భావిస్తున్నారు. అయితే పాన్ ఇండియా సినిమాలకు హిందీ బెల్ట్ కలెక్షన్స్ కీలకం. అక్కడ మంచి ఓపెనింగ్స్ రాకపోతే మొత్తం బిజినెస్ పై ప్రభావం పడుతుంది. ఈ నేపథ్యంలో పెద్దికి ఒక్క సవాల్ ఎదురవుతుందనే చర్చ జరుగుతోంది. అదేంటంటే.. జూన్ 5న బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్ నటించిన మరో చిత్రం విడుదల కావడం. దీంతో థియేటర్స్ షేరింగ్ విషయంలో పోటీ ఉండొచ్చని భావిస్తున్నారు. కానీ ఆ పోటీని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని సినీ ప్రియులు చెబుతున్నారు. పెద్దికి పాజిటివ్ టాక్ వస్తే, హిందీ మార్కెట్ లో కూడా దాన్ని అడ్డుకోవడం కష్టమేనని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా రామ్ చరణ్ కు ఇప్పటికే పాన్ ఇండియా రేంజ్ లో ఇమేజ్ ఏర్పడింది. గత చిత్రాల ద్వారా హిందీ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇంకా ముఖ్యంగా పెద్ది మూవీని హిందీ మార్కెట్ లో ప్రముఖ సంస్థ జియో స్టూడియోస్ భారీ స్థాయిలో విడుదల చేయడానికి సిద్ధమవుతోంది. థియేటర్స్ విషయంలో ముందుగా ప్లానింగ్ పూర్తి చేసినట్లు సమాచారం. దీంతో స్క్రీన్ కౌంట్ పరంగా పెద్దికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలుస్తోంది. మొత్తంగా చూస్తే, పెద్దికి నార్త్ లో పోటీ ఉన్నప్పటికీ అది పెద్ద అడ్డంకిగా మారే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. కంటెంట్ స్ట్రాంగ్ ఉంటే, పాజిటివ్ టాక్ వస్తే.. బాక్సాఫీస్ వద్ద సినిమా వసూళ్లు సునామీ సృష్టించడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పుడు అందరి దృష్టి జూన్ 4పై పడింది. మరి పెద్ది పాన్ ఇండియా రేంజ్ ఎలాంటి హిట్ అవుతుందో అంతా వేచి చూడాలి.

వారాణసి: ఆడియెన్స్ దీనికి కూడా డబ్బులు ఇవ్వాలా?

తెలుగు సినిమాను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ఆలోచనలు ఎప్పుడూ ఒక అడుగు ముందే ఉంటాయి. సినిమాను ఎలా తీయాలో మాత్రమే కాదు, దాన్ని జనాల్లోకి ఎలా తీసుకెళ్లాలో కూడా ఆయనకు బాగా తెలుసు. ప్రస్తుతం మహేష్ బాబుతో ఆయన చేస్తున్న అడ్వెంచర్ డ్రామా 'వారణాసి'పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. దాదాపు 1300 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే షూటింగ్ పరంగా కీలక దశకు చేరుకుంది. అయితే సినిమా రిలీజ్‌కు ముందే ఒక టాక్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ చెక్కర్లు కొడుతోంది. ఇది విన్న సినీ ప్రియులు కొంత ఆశ్చర్యానికి, మరికొంత ఆందోళనకు గురవుతున్నారు. అసలు విషయం ఏంటంటే, ఈ సినిమాకు సంబంధించిన ఎక్స్‌క్లూజివ్ మేకింగ్ వీడియోలు, తెర వెనుక దృశ్యాలను వారణాసి బూ అంటూ వీడియో రిలీజ్ చేయడానికి ప్లాన్ లో ఉన్నారట. అయితే చూడటానికి మేకర్స్ ఒక సబ్‌స్క్రిప్షన్

మోడల్‌ను ప్రవేశపెట్టబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. సుమారు 199 రూపాయలు చెల్లిస్తేనే ఆ కంటెంట్ చూసే అవకాశం ఉంటుందట. సాధారణంగా మేకింగ్ వీడియోలు అంటే సినిమాపై హైప్ పెంచడానికి ఉచితంగా వదిలే మోషనల్ స్టఫ్. కానీ రాజమౌళి లాంటి పెద్ద దర్శకుడు ఇలా మేకింగ్ వీడియోలకూ డబ్బులు వసూలు చేయాలని డటం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇది నిజంగా జక్కన్న స్ట్రాటజీయేనా లేక కేవలం పుకారా అనేది కా తేలాల్సి ఉంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే మాత్రం ప్రేక్షకుల నుంచి నెగిటివ్ రియాక్షన్ వచ్చే ప్రమాదం లకపోలేదు. ఇప్పటికే టికెట్ రేట్ల పెంపుతో సామాన్య ప్రేక్షకుడు థియేటర్‌కు రావాలంటేనే ఆలోచిస్తున్నాడు. ఇలాంటి తరుణంలో కేవలం మేకింగ్ వీడియోల కోసం కూడా డబ్బులు అడగటం అనేది కొంత కరెక్ట్ కాదని నెటిజన్లు పెదవి విరుస్తున్నారు. "సినిమా టికెట్‌కు ఎలాగూ పే చేస్తాం, కానీ షూటింగ్ వీడియోలకూ డబ్బులేంటని" సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. ఒకవేళ బడ్జెట్ రికవరీ కోసమే ఇలా చేస్తున్నారనుకున్నా, ఇది ఎంతవరకు వర్కవుట్ అవుతుందనేది అనుమానమే. ప్రస్తుతం ఈ సినిమా కోసం జక్కన్న హాలీవుడ్ స్థాయి టెక్నాలజీని వాడుతున్నారు. మహేష్ బాబును గతంలో ఎన్నడూ చూడని స్టైల్ లో చూపిస్తూ, ప్రియాంక చోప్రా వంటి గ్లోబల్ స్టార్లను కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగం చేశారు. అంతా బాగానే ఉంది కానీ, ఇలాంటి వినూత్నమైన మార్కెటింగ్ ప్రయత్నాలు బెడిసికొడితే సినిమా ఇమేజ్‌పై ప్రభావం చూపే ఛాన్స్ ఉంది. ఇప్పటికే ఈ సబ్‌స్క్రిప్షన్ వార్తలపై మీమ్స్ రచ్చ మొదలైంది. అసలు విషయం ఏంటనేది చిత్ర యూనిట్ అధికారికంగా క్లారిటీ ఇస్తే తప్ప ఈ గందరగోళం ముగిసేలా లేదు. ఇక రాజమౌళి సినిమా అంటే బాక్సాఫీస్ వద్ద సునామీ ఖాయం. కానీ ఇలాంటి చిన్న చిన్న విషయాల్లో నెగిటివిటీ రాకుండా చూసుకోవడం మేకర్స్ బాధ్యత. బహుశా హాలీవుడ్ సినిమాలకు ఉండే పర్సనల్ యాప్ లేదా క్లబ్ మెంబర్‌షిప్ తరహాలో ఏదైనా ప్లాన్ చేస్తున్నారేమో చూడాలి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**